సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
బుధవారం • 7 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 191 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

నౌక క్షేమం



మనవాళ్లు వచ్చేస్తున్నారు..





నౌకను విడిచిపెట్టిన హైజాకర్లు

- ప్రయాణికుల్లో విశాఖకు చెందిన సెయిలర్
- ఎంపీ హరిబాబు చొరవపై అభినందనల వెల్లువ
- సాయంత్రానికి సమీప పోర్టుకు చేరుకోనున్న నౌక
- అక్కడి నుంచి విమానంలో ముంబైకి సెయిలర్లు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : సౌత్ ఆఫ్రికాలోని బెనిన్ తీరం నుంచి బయల్దేరి, అనంతర కాలంలో ఆచూకీ కోల్పోయిన భారతీయ నౌక క్షేమంగా ఉంది. ఆ నౌకను దారి మళ్లించిన హైజాకర్లు ఎట్టకేలకు విడిచిపెట్టిన తరుణంలో మన భారతీయ మిగతా 2లో ▶

ఎంపీ హరిబాబుకు అభినందనల వెల్లువ: షిప్ ఆచూకీ కనుమరుగైన పిమ్మట ఆ విషయంపై విశాఖ ఎంపీ హరిబాబు చూపిన చొరవ పట్ల సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి. అతనికి ఆ విషయం తెలిసిన వెంటనే విదేశాంగ శాఖ మంత్రి సుష్మ స్వరాజ్‌కు లేఖ రాయడంతో పాటుగా, ఒకటికి పదిసార్లు అధికారులతో మాట్లాడి ఒత్తిడి చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యల్లో చురుకుదనానికి ఆయన ఒత్తిడి ఎంతో ఉపకరించిందనే చెప్పుకోవాలి. ఈ తరుణంలో విశాఖ ప్రజలు ఎంపీ హరిబాబుకు పెద్దఎత్తున కృతజ్ఞతలు తెలుపుతున్నారు. విశాఖకు చెందిన సతీష్ కుటుంబ సభ్యులు ఎంపీ హరిబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతులు తెలియజేశారు.

ఉత్తరాంధ్రకు న్యాయం చేయండి..



ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, రైల్వే జోన్ ఇవ్వాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వివిధ కళాశాలల విద్యార్థినులు.
- న్యూస్ లీడర్, విశాఖపట్నం

తప్పెవరిదైనా శిక్ష ఆపరేటర్లకే

ఫైబర్ గ్రిడ్ వైర్లు టచ్ చేస్తే కేసులు

ఖాకీల వార్నింగ్ ● కేబుల్ ఆపరేటర్లకు వేధింపులు షురూ



గాజువాక, న్యూస్‌లీడర్
సుబ్బి పెళ్లి వెంకి చావుకొచ్చింది అన్న చందంగా ఉంది పారిశ్రామిక వాడలో కేబుల్ అపరేటర్ల పరిస్థితి. ప్రభుత్వం కేబుల్ నెట్‌ను ప్రతి పేదవాడింట్లోకి చొప్పించేందుకు వీలుగా ఫైబర్‌గ్రిడ్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం కేబుల్ ఏర్పాటు పనులు సాగుతున్నాయి. అయితే ప్రభుత్వం తీసుకొచ్చే ఫైబర్ గ్రిడ్ కారణంగా అపరేటర్లు, ఎంఎస్‌వోలు మిగతా 2లో ▶

డ్రెడ్జింగ్ కార్పోరేషన్‌పై ప్రైవేటు

- పెట్టుబడుల ఉపసంహరణ అనివార్యమన్న గడ్కరీ
- విధానపర నిర్ణయమని సమర్థింపు
- సంఘాల వినతులు బేఖాతరు
- నష్టం ఎరుగని సంస్థ ప్రైవేట్‌కి ధారాదత్తం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ కేంద్రంగా ప్రపంచ స్థాయి పేరు ప్రఖ్యాతులున్న డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ) ప్రయివేటీకరణ అనివార్యమని తెలుస్తోంది. 1976లో ఊపిరి పోసుకున్న డిసిఐ నష్టమంటే ఏమిటో మిగతా 3లో ▶

పార్లమెంటులో ఏపీ ఎంపీల ఆందోళన



ఢిల్లీ: విభజనతో నష్ట పోయిన ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రం ఆదుకోవాలని, బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ తెలుగు దేశం, వైకాపా ఎంపీలు పార్లమెంటు వేదికగా ఆందోళన ఉద్ధృతం చేశారు. ఈరోజు లోక్‌సభ ప్రారంభం కాగానే తెదేపా, వైకాపా ఎంపీలు స్పీకర్ వెల్‌లోకి వెళ్లి ఆందోళన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని, రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతూ ప్లకార్డులను ప్రదర్శించారు. మిత్ర ధర్మాన్ని కాపాడాలంటూ తెదేపా ఎంపీలు నినాదాలు చేశారు. సభ్యుల ఆందోళనలతో సభ 10 నిమిషాలు వాయిదా పడింది. అంతకుముందు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద తెదేపా ఎంపీలు నిరసన చేపట్టారు. 'సేవ్ ఆంధ్రప్రదేశ్, సేవ్ డెమోక్రసీ' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ వినూత్నంగా నారదుడి వేషం ధరించి నిరసన చేపట్టారు. కేంద్రం ఇన్నాళ్లూ అరకొర నిధులిచ్చినా మిత్ర ధర్మం వల్ల చూస్తూ వూరుకున్నామని.. ఇక ఓపిక నశిస్తోందని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి మిగతా 2లో ▶

విశాఖ ఉక్కుపీఠంపై సిటు జయకేతనం

ముందే చెప్పిన లీడర్

గాజువాక, న్యూస్‌లీడర్:
ప్రతిష్టాత్మకమైన విశాఖ ఉక్కు పీఠంపై సిటు జయకేతనం ఎగురవేసింది. మూడేళ్లగా గుర్తింపులో ఉన్న ఇంటక్‌ను మట్టికరిపించింది. ఇంటక్ నిరంకుశ దోరణలపై కొరఢా ఝళిపించిన సిటు 198ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించింది. కుల రాజకీయాలకు తెరలేపినా ఉక్కు ఓటర్లు ఉక్కులాంటి సిటుకే ఓటు వేశారు. సిటుపై ఉన్న విశ్వాసాన్ని ప్రకటించారు. విశాఖ ఉక్కు పీఠంపై సిటు జయకేతనం ఎగుర వేస్తుందని లీడర్ దిన పత్రిక ముందుగానే ప్రకటించింది. ఉక్కు పీఠంపై సిటు శీర్షికన వార్త వెలువరించింది. సోమవారం రాత్రి ఉక్కు ఫలితాలను ఎన్నికలాధికారి ఎస్‌కె మిశ్రా వెల్లడించారు. ఈ ఫలితాలు లీడర్ ముందుగా చెప్పినట్టే ఇంటక్‌పై సిటు విజయం సాధించింది. ఇంటక్ మూడేళ్ల కాలంలో మిగతా 3లో ▶



సిటు విజయోత్సవాల దృశ్యం



సిటు అధ్యక్షుడు జె అయోధ్యారాం



సిటు ప్రధాన కార్యదర్శి వైటి దాసు

టచ్ చేస్తే... పంచ్ పడుద్ది

- చిన్న వయసులోనే సబలలుగా మార్చే కార్యక్రమం
- మంచి ఫలితాలనిస్తున్న యుద్ధకళల శిక్షణ
- శిక్షణతో బాలికలపై దాడులు తగ్గతాయని అంచనా
- కార్యక్రమంపై సర్వత్రా హర్షం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బాలికలపై, చిన్నారులపై లైంగిక దాడులు పెరుగుతున్న నేపథ్యంలో బాలికల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే ఆపద సంభవించినప్పుడు బయటి నుంచి వచ్చే ఏ సహాయం కోసమైనా కొంత నిరీక్షణ తప్పదు. సమాచారం అందిచడానికి, దానికి పోలీసులు స్పందించి ఘటనా స్థలానికి రావడానికి కొంత సమయం పడుతుంది. ఈ లోపు మిగతా 2లో ▶

జగమేమాయ!



రాను రాను ప్రజలకు వాహనాలంటేనే విరక్తి కలిగేలా చేస్తున్నాం సార్..!

కబ్జా రాజు





అనుమతులు లేకుండా భవంతుల నిర్మాణాలు

ప్రభుత్వ భూములపై కోట్లు గడించిన ఘనుడు

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

అతనికి చట్టం అంటే లెక్కలేదు...పైగా మీడియా అతని దన్ను...అన్నిటికీ మించి గొప్పగా చెప్పుకోవడానికి అధికార పార్టీ నాయకుడు... అంతే ఈ మూడింటినీ చూసుకుని అతడు బరితెగించేశాడు...ఊహకు అందని రీతిలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ...ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ భవంతులు కట్టేస్తూ కోట్లకు పడగలెత్తాడు... ఎవరైనా ఫిర్యాదు చేసినా, ప్రశ్నించినా మహిళలతో కొట్టిస్తాడు. అదే అధికారులు గనుక అక్రమ నిర్మాణాల దగ్గరకి వెళ్తే అతడే నేరుగా కలబడి కయ్యమాడుతాడు. అతడే టీడీపీ నాయకుడిగ చెలామణి అవుతున్న మిగతా 2లో ▶



"Everyday NewsPapers"

సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | బుధవారం 7-2-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

నౌక క్షేమం

(మొదటి పేజీ తరువాయి)

సెయిలర్లు క్షేమంగా దేశానికి చేరుకోనున్నారు. సుమారు 52 కోట్ల రూపాయల విలువ చేసే 13,550 టన్నుల గ్యాసోలైన్‌ను ఆ నౌక తీసుకొస్తోంది. ఆ నౌక సంచరించిన ప్రాంతంలో గతంలో పలు హైజాక్‌లు, దోపిడీలు జరిగినట్టుగా అధికారులు గుర్తించారు. ఈ నౌకను కూడా అదే మాదిరి గ్యాస్ దోచుకోవడానికే దారి మళ్లించి ఉంటారని అంచనా వేశారు. అయితే జనవరి 31వ తేదీన నౌక దారి మళ్లిపోగా ఆ సమయానికి అందులో 22 మంది భారతీయ సెయిలర్లు ఉన్నారు. వారిలో విశాఖ కూర్మన్నపాలెంకు చెందిన దొడ్డి సతీష్ ఒకరు. ఆయన జనవరి 1వ తేదీన తన భార్యతో ఈ మెయిల్ ద్వారా సంభాషించాడు. తర్వాత మాట్లాడతానంటూ చివరి సందేశం పంపాడు. అంతే ఆ తర్వాత ఆయన నుంచి ఎలాంటి సందేశం లేదు. ఇక్కడి నుంచి పంపిన ఏ సందేశం అతనికి చేరలేదు. దాంతో సతీష్ కుటుంబంలో గందరగోళ వాతావరణం నెలకొంది.

అందరూ ఎంతో కంగారు పడ్డారు. ఆపై అతని తండ్రి దొడ్డి కృష్ణాజీ, మామ ఎంవీఎస్ కుమార్ విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబును ఆశ్రయించారు. అదే సమయానికి నౌక యాజమాన్యమైన ఆంగ్లో ఈస్టర్న్ షిప్ మేనేజ్‌మెంట్‌కు కూడా నౌకతో సంబంధాలు తెగిపోవడంతో విదేశీ మంత్రిత్వ శాఖ దృష్టికి విషయం వెళ్లింది. ఇంతలోనే ఇటు నుంచి కంభంపాటి ఉత్తరాలు, ఒత్తిడి నేపథ్యంలో చర్యలు ఊపందుకున్నాయి. విదేశాంగ శాఖ మంత్రి సుష్మస్వరాజ్ నైజీరియా, బెనిన్ దేశాల నౌకాదళ అధికారులతో మాట్లాడారు. షిప్ జాడ కనిపెట్టేందుకు అక్కడి అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. అంతే కాకుండా నెం.9070343860 తో హెల్ప్‌లైన్ ఏర్పాటు కూడా ఏర్పాటు చేశారు. అయితే ఈ అయిదు రోజులు కూడా నౌక జాడను కనిపెట్టలేకపోయారు. ఎట్టకేలకు హైజాకర్లు మంగళవారం ఉదయం ఆ నౌకను తమ చెర నుంచి విడిచిపెట్టారు. ఈ విషయం విశాఖకు చెందిన సెయిలర్ దొడ్డి సతీష్ ద్వారా తెలిసింది. ఆయన చెప్పిన ప్రకారం హైజాకర్లు షిప్‌ను క్షేమంగా విడుదల చేసిన తరుణంలో గురువారం సాయంత్రానికి షిప్ అక్కడి సమీపంలో గల పోర్టుకు చేరుకుంటుంది. అనంతరం భారతీయ సెయిలర్లు విమానంలో ముంబైకి చేరుకుంటారు.

ఆంక్షలు ఏమైనా ఉన్నాయా ?

షిప్‌ను నిర్బంధించిన హైజాకర్లు ఎలాంటి ఆంక్షలైనా విధించారా అనేది తెలియాల్సి ఉంది. దీనికి సంబంధించి విదేశాంగ శాఖ నుంచి ఇంత వరకు ఎలాంటి స్పష్టమైన వివరణ లేదు. షిప్ హైజాక్ కాగానే విదేశాంగ శాఖ అధికారులు హైజాకర్ల డిమాండ్ల కోసం ఎదురు చూశారు. ఇదే విషయాన్ని వారు ప్రకటించారు కూడా. ఇంతకు ముందు కూడా ఇక్కడ సుమారు 22 మంది భారతీయులు ఉన్న ఒక నౌక హైజాక్‌కు గురైందని, హైజాకర్లు డిమాండ్ చేసిన మొత్తం చెల్లించాక వారిని విడుదల చేశారని వివరించారు. అయితే ఈ సారి అలాంటి డిమాండ్లు ఏవైనా చేశారా ? చేస్తే వాటిని కేంద్ర ప్రభుత్వం తీర్చిన పిమ్మటే విడిచిపెట్టారా ? అనేది ఇంకా తెలియలేదు. లేకుంటే సముద్రం దొంగలు ట్యాంకర్‌లోని గ్యాసోలిన్‌ను చోరీ చేసి ఆ తర్వాత షిప్‌ను విడిచిపెట్టారా అనేది కూడా తెలియాల్సి ఉంది.

మత్స్యకార పోరాటంపై చర్చ

శ్రీకాకుళంలో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా పోలీసుల చర్యలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడుతున్న రిలేనిరహార దీక్షలు మంగళవారం నలభైరెండొవ రోజుకు చేరుకున్నాయి. ఇటీవల శ్రీకాకుళంలో మత్స్యకారులు చేస్తున్న దీక్షను భగ్నంచేసేవిధంగా కొంత మంది శిభిరానికి నిప్పు అంటించి మత్స్యకారుల మనోభావాలను దెబ్బతీశారు. ఈ మేరకు విశాఖలో కూడా ఇటువంటి సంఘటన పునారవృతం కాకుండా పోలిసులు ముందస్తు చర్యలు తీసుకుని మత్స్యకారుల శిబిరానికి కొంత మేరకు ప్రొటెక్ట్ కల్పించడం జరిగింది. అయితే మంగళవారం ఏసీపీ నరసింహామూర్తి, టూ టూన్ సీఐ రమణలు మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులును కలిసి పోరాటన్ని ఒకే చోట కాకుండా ఇక్కడ నుండి వెరొక చోటకు మార్చుకోవాలని చెప్పారు. మీ పోరాటం లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకూడదని, మీరు శాంతియుతంగా చేసుకుంటున్నప్పటికీ దీనిపై వెరొక వర్గం దాడులు జరిగితే పరిణామాలు తీవ్రతరం కాకుడదని ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సాధన సమితి నాయకులు, మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం, కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి, పీసీ అప్పారావు, పేర్ల విజయచంద్ర, మూగి రాముడు, బదే యల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.

కబ్జా రా'రాజు'

(మొదటి పేజీ తరువాయి)

'గంట్యాద గోవిందరాజులు'. గాజువాక పరిసర ప్రాంతాల్లో ఆయన కంట పడి ఏ ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా ఉండలేదు. అతడు కన్నేసిన ప్రతి స్థలాన్ని కబ్జా చేశాడు. ఇష్టానుసారం భవంతులు నిర్మించేశాడు. అయినా సరే అధికారులు అతడిని తాకలేకపోతున్నారు. లేకలేక ఒక ఆర్ఐ అక్రమాన్ని అడ్డగించే ప్రయత్నం చేస్తే దాడికి తెగబడ్డాడు. దానిపై ఆర్ఐ కోటి పోలీసులకు ఫిర్యాదు చేస్తే, గోవిందరాజులు ఆర్ఐపై అట్రాసిటీ ఫిర్యాదు చేశాడు. దాంతో రెవెన్యూ అధికారులు వెనక్కి తగ్గిపోయారు.అంటే ఆయన కుల బలాన్ని అడ్డుపెట్టుకుని అధికారులను బెదిరిస్తున్నాడని చెప్పుకోవచ్చు. అలాగని ఇతనిపై కేసులు లేకపోలేదు. క్రైం నెం.632/17 సెక్షన్ 353 కింద గోవింద్‌పై గత ఏడాది అక్టోబర్ 5వ తేదీన కేసు నమోదు అయ్యింది. అయితే ఇతడు చేసే కబ్జాలకు కొందరు పాత్రికేయుల మద్దతు కూడా ఉన్న తరుణంలో వాళ్లతో అధికారులపై ఒత్తిడి చేయించి తన జోలికి రాకుండా చేసుకుంటాడు. ఇంకా ఎవరైనా గట్టిగా మాట్లాడితే "నేనెవరనుకుంటున్నావ్...నా స్థాయి నీకు తెలీదా...అధికార పార్టీ నాయకుడిని..నువ్వెంత నీ స్థాయెంత" అంటూ విరుచుకుపడతాడు.

దౌర్జన్యంగా గోవిందరాజులు ఆక్రమించిన స్థలాలు, అక్రమ నిర్మాణాలు పరిశీలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే. పెదగంట్యాడ ఆర్‌హెచ్ కాలనీలో ఉన్న 107 గజాల స్థలంలో డ్రెయినేజిని ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్సు కట్టాడు. దానిపైన కల్యాణ మండపం నిర్మించాడు. అయితే దానికి పార్కింగ్ లేదు. అలాగే ఫైర్ సేఫ్టీ కూడా లేదు. దయాల్‌నగర్‌లోని సర్వే నెంబరు 43/1లో నివాసగృహం కోసం అనుమతులు తీసుకుని షాపింగ్ కాంప్లెక్సు కట్టేశాడు. అయినా అధికారులు ఏమీ చేయలేకపోయారు. పెదగంటాడ్య అరుణా థియేటర్ ఎదురుగా ఒక అక్రమ నిర్మాణం చేపట్టాడు. సర్వే నెంబరు 64లో గల గెడ్డపోరంబోకు స్థలాన్ని ఆక్రమించి డూప్లెక్స్ ఇంటిని నిర్మించుకున్నాడు. అక్కడ ఆక్రమణపై చర్యలు లేకపోగా, కట్టిన ఇంటికి అనుమతులు లేకపోయినా ఎవరూ పట్టించుకోలేదు. 50వ వార్డు దయాల్ నగర్ పెట్రోలు బంకు ఎదురుగా అక్రమంగా ఒక రేకుల షెడ్‌ను నిర్మించాడు. భవానీనగర్ మేయర్ ఇంటి లైను వీధిలో అడ్డదారిలో ఒక భవంతిని నిర్మించడమే కాకుండా దానిని విక్రయించేశాడు కూడా. పెదగంట్యాడ హెచ్‌బీ కాలనీలో 107గజాల స్థలంలో పది కమర్షియల్ దుకాణాలను నిర్మిస్తున్నాడు. దీనికి ఎవరు పర్మిషన్ ఇచ్చారో, ఇస్తే ఎలా ఇచ్చారో తెలీదు. గాజువాక కె.ఎల్.రావునగర్‌లో 300గజాల గెడ్డభూమిని ఆక్రమించి ఒక భవంతి కట్టాడు. గెడ్డ స్థలంలో గోడ కట్టి చుట్టు పక్కల వారికి దారి లేకుండా చేశాడు. ఆ బిల్డింగ్‌కు కూడా ప్లాన్ లేదు. షీలానగర్‌లోని ఎక్స్ సర్వీస్‌మెన్‌కు చెందిన స్థలాన్ని ఆక్రమించేశాడు. అంతే కాకుండా కూర్మన్నపాలెంలోని రిటైర్డ్ జడ్జి రామంజనేయులుకు చెందిన 600 గజాలు స్థలం కబ్జా చేసినట్టు కూడా తెలిసింది. ఆయన భార్య శ్యామలదేవి పేరున స్థలం ఉంది. దీనిని కబ్జా చేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించేశాడు. ఇలా ఎంతో మంది ఆయన బాధితులు ఉన్నారు. ఇకపోతే పైన చెప్పుకున్నట్టుగా అధికారులపై కేసులు పెడుతున్న తరుణంలో ఎవరూ నోరు మెదపలేకపోతున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వాటిలో షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించుకుంటూ కోట్లు ఆర్జిస్తున్న ఈ కబ్జా రారాజుపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలన్నింటినీ కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎందుకంత ప్రేమ..

చట్టాన్ని చుట్టబండలు చేస్తూ, అధికారులపై తిరగబడుతూ ఇష్టారాజ్యంగా భూ కబ్జాలకు పాల్పడుతున్న గోవిందరాజులుపై ఉన్నతాధికారులకు ఎందుకు అంత ప్రేమో అర్థం కావడం లేదు. అతనిపై ఫిర్యాదులు వస్తే పోలీసులు పక్కన పడేస్తున్నారు...భూములను మాయం చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం చూసీ చూడనట్టు వదిలేస్తోంది...ఆఖరకు న్యాయంగా పని చేసే అధికారి అతని అరాచకాన్ని ఎదిరించి కేసుల్లో ఇరుక్కున్నా అతడికి మద్దతుగా నిలవని పరిస్థితి. అధికారులు ఎందుకిలా వ్యవహరిస్తున్నారన్నదే ప్రజల సందేహం. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఆయనపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

టచ్ చేస్తే... పంచ్ పడుద్ది

(మొదటి పేజీ తరువాయి)

జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. దేశంలో బాలికల మీద జరుగుతున్న దాడుల్లో చాలా వరకు ఈ విధంగానే జరుగుతున్నాయి. సహాయం బయటి నుంచి రావాలి కనుక అలస్యం అవుతుంది. అదే తమని తాము స్వయంగా రక్షించుకోగలిగితే ? అలస్యానికి తావులేదు. అదే క్షణంలో స్పందించి, దాడిని ఎదుర్కొని, వెనువెంటనే ప్రతిఘటించవచ్చు. అయితే దీనికి కావలసిందిగా ప్రతిఘటించే మానసిన ధైర్యం, శారీరక ధారుఢ్యం. బాలికలకు ఇవి రెండు అందించగలిగితే తమని తాము రక్షించుకోవడం సులువవుతుంది. బాలికలపై ఎవరైనా దాడికి ప్రయత్నిస్తే, వెంటనే ఆ బాలిక స్పందించిఎదురుదాడి చేస్తే భయపడ్డం ఈ సారి దాడి చేసినవారి వంతవుతుంది. బాలికల్లో ఈ రకమైన శారీరక, మానసిన ధైర్యాన్ని కలిగించడం కోసమే ఆత్మరక్షణ కోసం యుద్ధకళల శిక్షణా కార్యక్రమం మొదలైంది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ సంయుక్తంగా ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నాయి. ఇక్కడ బాలికలకు కరాటే లాంటి యుద్ధ కళలలో శిక్షణ ఇస్తారు. వీటితో పాటుగా దాడులు జరిగినప్పుడు స్పందించవలసిన తీరు, ఆత్మరక్షణకు ఉపయోగించవలసిన మెళుకువలు, శత్రువులను ఎదుర్కొనే విధానాలు మొదలైనవాటిలో మెళుకువలు నేర్పిస్తారు. విశాఖ జిల్లాలో ఎంపిక చేసిన 380 పాఠశాలల్లో ఈ శిక్షణా కార్యక్రమం ఏపి బ్రైక్వాండో అసోసియేషన్ సంస్థ చేపడుతోంది. దీని కోసం 60 మంది కోచ్‌లను నియమించారు.

ఇక్కడ నేర్పే మెళుకువల ద్వారా బాలికలలో ప్రమాదకర పరిస్థితుల్లో వెంటనే స్పందించే నైపుణ్యం, ధైర్యం కొద్ది కాలంలోనే కలుగుతాయి. వాస్తవానికి బాలికల్లో సహజంగానే శక్తి ఉంటుందని, ఇక్కడ జరిగే శిక్షణ వల్ల బాలికలు తమ శక్తిని తాము తెలుసుకొంటారని, తద్వారా వారికి ధైర్యం, చొరవ కలుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 5,725 పాఠశాలల్లోని 3 లక్షల 80 వేల మంది విద్యార్థినులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. వారికి ఇది ఎంతో ఉపయోగకరం. ప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే కాకుండా సాధారణంగానే బాలికలలో భయపడే గుణం తగ్గి, పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే స్వభావం పెరగడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమం మార్చి నెల వరకు కొనసాగుతుంది. కాగా, ఈ శిక్షణా కార్యక్రమం మంచి ఫలితాలనిస్తోందని, దీనివల్ల బాలికలపై దాడులు తగ్గుముఖం పడతాయని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తప్పెవరిదైనా శిక్ష ఆపరేటర్లకే

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా నష్టపోయే ప్రమాదమేర్పడింది. దీని దృష్ట్యా కడుపు మాడిన అపరేటర్లు ఎక్కడ ఫైబర్ కేబుల్‌ను కట్ చేస్తారోనని ముందుగా అనుమానించిన ప్రభుత్వం వీరిపై ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి ఐపిసిలో ఉన్న సెక్షన్లకు అదనంగా పీడి యాక్ట్‌ను ప్రయోగించాలని నిర్ణయించింది. దీంతో ఇప్పుడు ఎవ్వరు కేబుల్ కట్ చేసినా ఆ ప్రాంతంలోని అపరేటర్లకు కేసులు తప్పని దుస్థితి దాపురించింది. ఇందుకు తాజా ఉదాహరణగా గాజువాక పోలీసులు ఆపరేటర్లను సమావేశ పరిచి ఈ విషయాన్ని బహిర్గతం చేశారు. కేబుల్ టచ్ చేస్తే పీడి యాక్ట్ తప్పదంటూ ముందస్తు వార్నింగ్‌లు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఫైబర్ గ్రిడ్ కేబుల్ కొన్ని చోట్ల తరుచూ కట్ అవుతుండటంతో సంబంధిత ఇంజినీర్ పోలీసుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చారు. దీంతో గాజువాక పోలీసులు ఆపరేటర్ల సమావేశం నిర్వహించి హెచ్చరికలు జారీ చేశారు. అయా ప్రాంతాల్లో ఫైబర్ గ్రిడ్ కేబుల్ కట్‌కాకుండా చూసుకోవల్సిన బాధ్యత ఇప్పుడు అపరేటర్లపై పడింది. కేబుల్ వేసి కేసులంటూ వేధింపులు దేనికని అపరేటర్లు ప్రశ్నిస్తున్నారు. తనకు అనుకూలంగా ఉన్న చానళ్ల ప్రచారం కోసమే ప్రభుత్వం ఫైబర్‌గ్రిడ్‌ను ఏర్పాటు చేస్తుందని ఆరోపణలు విన్పిస్తున్నాయి. టీవి ప్రచారాలపై నియంత్రణ కోసం ఉవ్విళ్లూరుతున్న ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందంటున్నారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో అపరేటర్లు ఫైబర్‌గ్రిడ్‌ను సయితం పంపిణీ చేస్తున్నారు. నెలవారీ 150రూపాయలకే ఫోన్, 5జిబి నెట్, 250టివి చానళ్లను ప్రచారం చేస్తున్నారు. 150కు అదనంగా సెట్‌టాప్ బాక్స్ కోసం 50రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ఫైబర్ గ్రిడ్ కారణంగా ఇబ్బంది పడ్తున్న వారు తరచూ కేబుల్ కట్ చేయడంతో అంతరాయం ఏర్పడుతుందని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పోలీసులు హెచ్చరికలు జారీ చేసినట్టు చెబుతున్నారు. ఏది ఏమైనా కేబుల్ ఎవ్వరు కట్ చేసినా శిక్ష అప్పరేటర్లకు ఇవ్వడం తగదంటున్నారు.

పార్లమెంటులో ఏపీ ఎంపీల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. చంద్రబాబు ఇంకా సహనంగా ఉండటం సరికాదన్నారు. కేంద్రం ఇంకా ఏదో చేస్తుందన్న నమ్మకం తనకు లేదన్నారు. వైకాపా అధినేత జగన్ ఓ వైపు బడ్జెట్ బాగుందని చెబుతుంటే.. మరోవైపు ఆ పార్టీ ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేయడం ఏమిటో అర్థం కావడం లేదని హిందూపురం ఎంపీ నిమ్మల కిష్టప్ప అన్నారు. వైకాపా ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. మిత్రధర్మం వల్లనే ఇన్నాళ్లూ కేంద్రం ఏం చేసినా ఊరుకున్నామని రాజమహేంద్రవరం ఎంపీ మురళీమోహన్ అన్నారు. రాష్ట్రానికి ప్రయోజనాలు దక్కేవరకు ఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు.

ఆయుర్వేద కోర్సులో ఉచిత శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఆయుర్వేద పంచకర్మ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయుష్మాన్‌భవ క్లినిక్ వైద్యుడు తిరుమల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి నుంచి డిగ్రీ చదివి 18 నుంచి 30ఏళ్ల వయసు కలిగిన యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. పూర్తివివరాలు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 8వ తేదీలోగా 9550169938, 8977 473629 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



పవిత్ర బైబిల్ కాల్చివేసిన వారికి శిక్షించాలి

ఆల్ ఇండియా ట్రూ క్రిష్టియన్ కౌన్సిల్ ట్రస్ట్

క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, హింసలు పునరావృతం కాకుండా మతఛాందస్సవాదులను అరికట్టాలని ఆల్ ఇండియా ట్రూ క్రిష్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ జాతీయ మహిళా నాయకురాలు ఇ. మాలతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల బైబిల్స్ పెట్రోల్ పోసి తగలబెట్టిన సంఘటనను నిరసిస్తు ఏఐటీసీసీ ఆధ్వర్యంలో మంగళవారం సరస్వతి పార్కు నుండి జీవిఎంసీ గాంధీ విగ్రహం వరుకు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం



గ్రామంలో తోటి క్రైస్తవ సోదరులను అడ్డగించి, వారిని దౌర్జన్యంగా బెదిరించి బైబుల్స్‌ను లాక్కొని తగలబెటదం మనోబావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. అంతేకాకుండా సంఘటనను సోషల్‌మీడియా ద్వారా ప్రచారాలు చేయడం దారుణమన్నారు. క్రైస్తవులు నమ్మిన పవిత్ర గ్రంథంను కాల్చి దేశ సమైక్యత సమగ్రతను భంగం కలిగించిన వారిపై కఠినంగా శిక్షించాలన్నారు. మతోన్మాద దాడులు పెరిగి దళితులు, క్రైస్తవులపై దారుణంగా దాడులు దిగడం సిగ్గుచేటు అన్నారు. ఏఐటీసీసీ జాతీయ అధ్యక్షుడు జయశాలి పీడీ సుందర్‌రావు మాట్లాడుతూ మనుష్యులంతా ఒక్కటే నని, కుల మతాలు లేవని చెప్పి శాంతిని బోధించి ఎదుట వారిని ప్రేమించమన్న అనే చెప్పే పవిత్ర బైబిల్‌ను కాల్చడం అమానుషమ న్నారు. దేశంలో మతవిద్వేషాలు రగులుకొనేలా మతోన్మాదులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు, క్రైస్తవులంతా ఒక్కటిగా వీటిని శాంతియుతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు , పోలిసు కమిషనర్‌కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. హిమరెడ్డి, నవ్య, బి.సుజాత, ఎ. ధరణి, వై. సీబాదేవి, యస్. సునీతా, యస్. అచ్చుతవేణి, రాష్ట్ర అధ్యక్షుడు పి. జీవన్‌బాబు, యం జెమియా, బి. సునీతా, పి. వసంత, పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు అన్యాయంపై పోరాటం చేస్తాం..

రైల్వేజోన్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి

ఏపీడబ్ల్యూజే, రాజకీయపార్టీలు, యువజన, విద్యార్థుల డిమాండ్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:

ప్రత్యేక రైల్వేజోన్ ఆంధ్రుల హక్కుగా భావించి భారతప్రభుత్వం నుండి రాబొట్టుకోవ దానికి అందరు నడంబిగించాలని ఏయూ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమామహేశ్వరరావు అన్నారు. ఎపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంగళవారం ఉత్తరాం ధ్ర ప్రధాన డిమాండ్లపై జీవిఎంసీ గాంధీ విగ్రహం నుండి బారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి వామపక్షాలు, రాజకీయపార్టీలు, విద్యార్థులు ప్రజాసంఘాలు మద్దతు ఇచ్చాయి. ఈ మేరకు అయన మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో అందులో ప్రత్యేక రైల్వేజోన్ ఇవ్వాలని నినాదంతో ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజాసంఘాలు,రాజకీయనేతు అందరు కలిసి ముక్త కంఠంతో కోరేందుకు ఇక్కడ రావడం జరిగింది.

జర్నలిస్టులంటే ప్రజల కళ్ళులాంటివారు ప్రజాప్రాయంపై పోరాటం చేయడం వలన భారతప్రభుత్వం కదులుతుందన్నారు. పార్టీలకతీతంగా ఇక్కడకి అందరువచ్చి వారివారి స్పందనను తెలియజేశారన్నారు. రాబోయే కాలంలో సాధించదానికి నాంది పలకాలని, ఆంధ్రుల హక్కు ఆత్మగౌరవాన్ని విశాఖ ప్రత్యేక రైల్వేజోన్‌ను హక్కుగా కదిలించి సాధించడానికి నడుంకట్టాలని కోరుతున్నారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ ఆఖరి బడ్జెట్‌లో కూడా ఉత్తరాంధ్రకు జరిగిన అన్యాయంపై పోరాటం ఉధృతం చేస్తామని ధ్వజమెత్తారు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్ధాల ఆకాంక్ష విశాఖ ప్రత్యేక రైల్వేజోన్, విభజన చట్టంలోగల అంశాలు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ వంటి ఊసే లేకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఇస్తాం.. ఇస్తామంటూ ఆశలు రేకెత్తించి చివరకు ఆఖిరి బడ్జెట్‌లో కూడా మన ప్రాంతానికి తీవ్రఅన్యాయం చేశామన్నారు. జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో అన్ని వర్గాల నుండి ర్యాలీలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇకపై ఈ పోరాటం ఉధృతం కాబోతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ప్రతి ఒక్కరు స్పందించాల్సినవసరం వుందని ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు అన్నారు. .ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మారెళ్ళ వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్. శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రవికాంత్, ట్రెజరర్ జార్జ్, వామపక్ష నేతలు సిహెచ్ నర్శింగ్‌రావు, గంగారావు, ఆర్కేఎస్వీ కుమార్, మరుపల్లి పైడిరాజు, మార్కెండేయులు, వి.ఎస్. పద్మనాభరాజు, వైసీపీ నాయకులు కొయ్యప్రసాద్ రెడ్డి, లోక్‌సత్తా నాయకులు హరిగణేష్, ఫక్కి శంకర్, మానవ్, గౌరీ శంకర్, ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకురాలు సీతల్, ఆల్వార్‌దాస్ విద్యసంస్థల అధినేత సుంకర రవీంద్ర, విద్యార్థులు, యువజన నాయకులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా జెడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: జిల్లాపరిషత్ స్టాండింగ్ కమిటీ మూడవస్థాయి సమావేశం మొక్కు బడిగా సాగింది. మంగళవారం జిల్లా సమావేశమందిరంలో జరిగిన ఈసమా వేశానికి సిఈవో, చైర్‌పర్సన్‌తో సహా వివిధశాఖలకు చెందిన అధికారులు హాజరుకాలేదు. వైస్ చైర్ పర్సన్ అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిప్యూటీ సిఈఓ బి.శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు కొప్పిశెట్టి. కొండబాబు మాత్రమే హాజరై సభను నిర్వహించారు. వ్యవసాయశాఖ ఏడీ జాహ్నవి వివరాలు తెలుపుతూ జిల్లా వ్యాప్తంగా రూ.1.5లక్షల సబ్సీడీతో 775ట్రాక్టర్లను అర్హులైన రైతులకు మంజూరు చేశామన్నారు. రైతులకు కావల్సిన వరి, వేరుశనగ విత్తనాలకు కూడా సబ్సీడీ పై అందించామన్నారు. సోషల్ ఫారెస్టుఅధికారి టి.జ్యోతి వివరాలు తెలుపు తుండగా కమిటీసభ్యులు హాజరుకాని నర్సీపట్నం, పాడేరు డిఎఫ్ఓల పై అసహనం వ్యక్తంచే శారు.వచ్చే సమావేశానికి హాజరు కాకాపోతే చర్యలు తప్పవ న్నారు.అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రకృతిపాత్ర పర్యావరణ సమతుల్యత జీవవైవిద్యం తదితర అంశాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామ న్నారు. జిల్లా వ్యాప్తంగా 420.79లక్షల మొక్కల పంపిణీ చేశామని కమిటీకి తెలిపారు. మత్స్యశాఖ ఏడీ లక్ష్మణరావు వివరాలు తెలుపుతూ మత్స్యకారులతోపాటు రిజర్వాయర్లు, చేరువులపై ఆదారపడి జీవనం సాగిస్తున్న ఎస్సీ,ఎస్టీ లకు కూడా ప్రభుత్వం ప్రత్యేకపథకాలు రూపొందించి చేపల వ్యాపారంలో ప్రోత్సహిస్తుందన్నారు. మరపడవలకు 50శాతం, వలలకు 30శాతం సబ్సీడీ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. హార్టీకల్చర్ నుంచి అధికారులు వివరాలు తెలుపుతున్నప్పుడు తక్షణమే కమిటీ సభ్యులు కలుగచేసుకుని మీశాఖవారు ఎప్పుడైనా జిల్లా గ్రామీణప్రాంతంలో సందర్శించారా, మేమెవరో మీకుతెలుసా, మీశాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలపై ఎప్పుడైనా ప్రజలకు అవగాహన కల్పించారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. తీవ్ర అభ్యంతరం,అసహనం వ్యక్తంచేశారు. సమావేశం జరిగిన తీరుపై కమిటీ తరుపున హాజరూన ఇద్దరు సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. వివిదశాఖల అధికారులు గైర్హాజరవ్వడాన్ని తప్పుబట్టారు. పట్టుపరిశ్రమ, అర్బికల్చర్ శాఖల అధికారులు హాజరై వివరాలు కమిటీకి తెలిపారు.

సీపీఎస్ పెన్షన్ విదానాన్ని రద్దుచేయాలి

ఎన్‌జీఓల జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: కాంట్రీబ్యూటరీ పెన్షన్ విదానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలని ఎన్‌జీఓలసంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా చేయతలపెట్టిన ధర్నా బ్రోచర్ ను మంగళవారం కలక్టరేట్ నందు ఓన్‌జీఓ కార్యాలయంలో విడుదలచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వతేదీన జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 2గం.వరకూ పెన్షన్ సాదనసమితి, ఉద్యోగులు, ఉపాధ్యాయుల జేఏసీల ఆధ్వర్యంలో దర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నిశాఖల ప్రభుత్వ ఉద్యోగులు దర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షుడు ఆర్.రవిశంకర్, నగరఅధ్యక్షుడు కెవి. వెంకటేశ్వరరావు, కార్యధర్మి వివివిఆర్‌వి సత్యన్నారాయణ పాల్గొన్నారు.

కేంద్రం ఏపీకి తీరని ద్రోహం చేసింది

మాజీ విశాంత్ర అధికారి ఈఏఎస్ శర్మ



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న శర్మ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర విభజన చట్టం లోని అంశాలను అమలు చేయడానికి గత నాలుగేళ్ళుగా నిరాకరిస్తూ ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందని మాజీ విశాంత్ర అధికారి ఈఏఎస్ శర్మ ఆరోపించారు. మంగళవారం ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ద్వారక నగర్ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన "కేంద్ర బడ్జెట్-2018-ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర పై ప్రభావం " అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు బడ్జెట్ కావడం తో ఈ సారైనా రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆశించిన తీవ్ర నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికలకు ముందు స్వయంగా ఇచ్చిన హామీలను ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడీ సాంకేతిక కారణాలు అడ్డు వస్తున్నాయని చెప్తూ ప్రత్యేక హెూదా, రైల్వే జోన్ అంశాల్లో నయ వంచనకు గురి చేసారని పేర్కొన్నారు. విభజన చట్టం సెక్షన్ 46 లో పేర్కొన్న ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ కేటాయింపులు ,అమలు ప్రహసనంలా మారాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక జిల్లా అభివ ృద్ధికి 200 కోట్ల రూపాయలు కోరగా కేంద్రం కేవలం 50 కోట్లు మాత్రమే కేటాయించడం ఆశ్చర్యానికి గురి చేసిందని పేర్కొన్నారు. పూర్తి నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. ఉత్తరాంధ్ర అభివ ృద్ధి వేదిక ప్రతినిధులు, ఏయూ మాజీ వీసీ ప్రొఫెసర్ కె.వి.రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చివరి బడ్జెట్ లో కూడా రాష్ట్రానికి,అటు ఉత్తరాంధ్ర కు తీరని ద్రోహం చేసిందని ఆరోపించారు. ఈ నాలుగేళ్లలో విశాఖ జిల్లాకు రూ.136.కోట్లు,విజయనగరం రూ.116.77 కోట్లు, శ్రీకాకుళం రూ.150 కోట్లు మాత్రమే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. ఇలా అయితే అభివ ృద్ధి ఎలా సాధ్యమవుతుతుందని ప్రశ్నించారు.ఉత్తరాంధ్ర అభివ ృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ. అజ శర్మ మాట్లాడుతూ ఈ నాలుగేళ్ళ కాలంలో ఉత్తరాంధ్ర ఒక్క అంగుళం కూడా అభివ ృద్ధి దిశలో కదల లేదని అన్నారు.దీనికి తోడు మరింత వెనుకబాటు లోకి నెట్టబడిందని పేర్కొన్నారు. విభజన తర్వాత అన్ని రంగాలలో తీవ్ర నిర్లక్ష్యం కనబడుతుందని తెలిపారు.విద్యా సంస్థలకు సరిపడ నిదులు కూడా కేటాయించలేదన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించాలిసిందేనని డిమాండ్ చేశారు.రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి, ఫోరమ్ ఫర్ బెటర్ విశాఖ ప్రతినిధి ఇ ఏ ఎస్ శర్మ మాట్లాడుతూ విభజన చట్టం హామీలన్నీ నేర వేర్చాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర, రాయల సీమలకు ప్రత్యేక అభివ ృద్ధి ప్యాకేజీలు కేటాయించాలన్నారు.విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ను ప్రకటించాలని అన్నారు.ఈ మేరకు డిమాండ్ల సాధన కై ఈ నెల 8 న నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ కు తాము పూర్తి మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సింబోసిస్ అధినేత ఓ. నరేష్, పీపుల్ ఫర్ ఇండియా కన్వీనర్ బీబీ గణేష్, ఎస్.రమణా చలం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

యోగా టీచర్ హత్య కేసులో మరో నిందితుడి అరెస్టు



నిందితుని వివరాలు తెలుపుతున్న సిఐ మహేష్

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్: యోగ టీచర్ పొలమర శెట్టి వెంకట రమణ హత్య కేసులో కీలక నిందితులలో ఒకరైన 5 వ ముద్దాయి ఎం రమేష్‌ను ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసారు . రమేష్ గవర కంచరపాలెంలో సంచరిస్తున్నాడన్న సమాచారం తో పోలీసులు చాక చక్యంగా వలపన్ని పట్టుకున్నారు .అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సిఐ మళ్ల శేషు మాట్లాడుతూ వెంకటరమణను హతమార్చడంలో హత్యకు సంబందించి ఉపయో గించిన ఆయుధాలను రమేష్ తెలిపారు . రమేష్ కు ఈకేసు తోనే కాక ఇదివరకు ఎమైనా కేసులు ఉన్నాయా అన్న దిశగా దర్యాప్తు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు .ఇదిలా ఉండగా హత్య కేసులో ప్రధాన నిందితుడైన కిలపర్తి వెంకటరావు కేజిహెచ్ లో చికిత్స పొందుతు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడని, పొలమర శెట్టి హత్య కేసుతో సంబంధమున్న కిలపర్తి కుమారుడు ఈశ్వరరావు ప్రస్తుతం వియత్నాంలో వుండటంతో అతడిని స్వదేశానికి రప్పించే విదంగా పోలీసులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు నరసింగరాజు , నాగేశ్వరావు , జె .సురేష్ మరియు సిబ్బంది పాల్గున్నారు .

ఉత్సాహభరితంగా బాస్కెట్ బాల్ శిక్షణ



ఏయూ,న్యూస్‌లీడర్ చిన్నారుల బాస్కెట్ బాల్ శిక్షణ ఉత్సాహంగా జరిగిందని బ్రెజిల్ విదేశీ కోచ్ నియు బ్రూనో అన్నారు. నేడు జాతీయ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రీమ్స్ అండ్ ఈవెంట్ వారు సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఏయూ న్యాయ కళాశాల ప్రాంగణ క్రీడా మైదానంలో బాస్కెట్‌బాల్ శిక్షణలో మొలకువలకు వేదికయ్యింది. ఈ కార్యక్రమంలో భాగంగా విదేశీ కోచ్ నియు బ్రూనో మాట్లాడుతూ విద్యార్థులు మూడవ తరగతి మొదలు కొని సుమారు1800 మంది ఈ శిబిరానికి హాజరై బాస్కెట్ బాల్ క్రీడపట్ల ఎంతో ఆసక్తి చూపారన్నారు. విశాఖపట్నం జిల్లా నుంచి మొత్తం 98 పాఠశాలలనుంటి విద్యార్థులు హాజరయ్యారు. ఆటపై చూపుతున్న ఆసక్తి సీనియర్ క్రీడాకారులను సైతం విశేషంగా ఆకట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ వాలెంటీర్స్, పి.టి లక్ష్మిదుర్గా భవాని, చంద్రమోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపీఠంపై సిటు జయకేతనం

(మొదటి పేజీ తరువాయి)

కార్మిక వ్యతిరేక కార్యక్రమాలకు తెరలేపి తీవ్రంగా నష్టపోతుందన్న లీడర్ అంచనాలు నిజమయ్యాయి. ఓటింగ్‌లో పాల్గొన్న కార్మికులు చెప్పినట్టే సిటు విజయ కేతనం ఎగురవేసింది. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడంలో ముందున్న ఇంటక్‌కు ఈ ఫలితాలు చెంపదెబ్బలా పరిణమించాయి. మూడేళ్లపాటు యాజమాన్యం చెప్పిన ప్రతిదానికి తలాడించిన ఇంటక్ మూడు నెలల ముందు హెచ్‌ఆర్‌ఎ ప్రకటన చేయించదన్న విజయాన్ని కార్మికులు బలంగా నమ్మారు. ఫలితాలను పరిశీలిస్తే ఈ విషయం బహిర్గతమైంది. ఉక్కు కర్మాగారంలో మొత్తం ఓటర్లు 11544కాగా, 11103మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం 13 కార్మిక సంఘాలు ఈ ఎన్నికల్లో పోటీ చేయగా స్టీలుప్లాంట్ ఎంప్లాయ్స్ యూనియన్(సిటు) 3784ఓట్లు సాధించింది. విశాఖ స్టీలు ఎంప్లాయ్స్ కాంగ్రెస్ (ఇంటక్) 3586ఓట్లు సాధించి 198ఓట్ల తేడాతో ఓటమి పాలైంది. ఇంటక్ వైఫల్యాలు కారణంగా కార్మికులు ఇచ్చిన తీర్పు వారిని రెండేళ్లపాటు గుర్తింపుకు దూరం చేసింది. గతంలో ఎఐటీయుసితో కలిసి ఫ్రంట్‌గా పోటీ చేసిన సిటు ఈ సారి ఎఐటీయుసిని విడిచి 7యూనియన్ల పొత్తుతో పోటీలో దిగి విజయం సాధించింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే సిటు వర్గాలు విజయోత్సవాలు నిర్వహించాయి. తమ విజయానికి కృషిచేసిన కార్మికులకు గుర్తింపు సంఘం అధ్యక్షుడు జె అయోధ్యారాం, ప్రధాన కార్యదర్శి వైటి దాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిటు పూర్వపు ప్రధాన కార్యదర్శి ఎన్ రామారావు మాట్లాడుతూ కార్మికులు తమ యూనియన్‌పై పెట్టిన బాధ్యతను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. పనిచేసేవారినే కార్మికులు ఆదరిస్తారని ఈ ఫలితాలు తెలియజేశాయన్నారు. కాగా, విశాఖ స్టీలు వర్కర్స్ యూనియన్ (ఎఐటీయుసి) 3234ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది.

టీడీపీకి చెంపపెట్టు

తెలుగుదేశం పార్టీ ఈ సారి ఉక్కు ఎన్నికల్లో ఒంటరిగా బరిలో దిగి అబాసు పాలైంది. కేవలం తెలుగునాడు స్టీలు ఎంప్లాయ్స్ కౌన్సిల్‌కు 206ఓట్లు మాత్రమే వచ్చాయి. ఉక్కులో టిడిపి బలాన్ని ఈ ఓట్లు బహిర్గతం చేశాయి. గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పల్లా శ్రీనివాస్ తన సొంత నిర్ణయంతోనే ఈ సారి ఒంటిరిగా టిఎన్‌టియుసిని బరిలోకి దింపారు. టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ మోహన్‌రావును ఒప్పించి ఉక్కులో తమ సత్తాను చాటుతామంటూ లెనిన్‌బాబు, విల్లా రామ్మోహన్ కుమార్‌లను బరిలోకి దింపారు. అయితే ఈ యూనియన్‌కు కేవలం 206ఓట్లు పోలవ్వడం టిడిపి శ్రేణులకు మింగుడు పడలేదే. టిఎన్‌టియుసిలో మరోక యూనియన్ తెలుగునాడు శ్రామిక సంఘం సిటుతో జతకట్టింది. ఈ సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు, ఎమ్మెల్సీ ఎంవిఎస్ మూర్తి, మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావులు సిటుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అయితే పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్టు అభియోగం మోపి బొడ్డు పైడిరాజును టిఎన్‌టియుసి నుంచి సస్పెండ్ చేయించారు. అయితే ఇప్పుడు టిఎన్‌టియుసి కేవలం 206ఓట్లతో అబాసు పాలు అయ్యింది. ఇందుకు నైతిక బాధ్యత ఎవ్వరిదన్న ప్రశ్న ఉదయి స్తుంది. అలాగే ఇందుకు బాధ్యులుగా చేసి ఎవ్వరిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి మరి.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌పై ప్రైవేటు

(మొదటి పేజీ తరువాయి)

తెలియకుండానే నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందిస్తూ దేశ విదేశాల్లో ఎనలేని ఖ్యాతి గడించింది. భారీ నౌకలు తీరానికి చేరదానికి అవరోధంగా సముద్రంలో పేరుకున్న ఇసుక మేటల్ని తొలగించడం ఈ సంస్థ ప్రధాన కార్యక్రమం. విశాఖ పోర్టు సహా అనేక సంస్థలు డీసిఐ సేవలందుకొంటూ సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్నాయి. దేశంలోనే కాక విదేశాల్లో కూడా అనేక సంస్థలు డీసిఐ సేవలను వినియోగించుకుంటున్నాయి. సంస్థలో తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన 1500 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఐదువేల కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్న డీసిఐ ఎన్నడూ నష్టాలను చవిచూడలేదు. ఇంత ఘన చరిత్ర కలిగిన డిసిఐని ప్రయివేటు పరం చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా చర్యలు ప్రారంభించింది. సంస్థలో కేంద్రానికి ఉన్న 73.47 శాతం వాటాలను విక్రయించాలని నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర మంత్రి గడ్కరీ పేర్కొన్నారు. పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగా నిర్ణయం తీసుకున్నామని, ఇది అనివార్యమని స్పష్టంచేశారు. ఇది విధానపరమైన నిర్ణయమని చెబుతూ చర్యను సమర్థించుకున్నారు. ఇటీవల కాలంలో డీసిఐలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఉద్యోగ, కార్మిక సంఘాలు, పలు రాజకీయ పక్షాలు ఆందోళన చేస్తున్నాయి. లాభాల బాటలో నడుస్తున్న సంస్థను ప్రయివేటు పరం చేయడం ఎందుకని కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నాయి. కొన్ని నెలలుగా డీసిఐ సంస్థ కార్యాలయం ముందు ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదన విరమించాలని కేంద్రానికి సంబంధిత మంత్రిత్వ శాఖకు వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రికి, అన్ని రాజకీయ పార్టీలకు సంఘం నేతలు తమ గోడు వెళ్ళబుచ్చుకున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల విశాఖ పర్యటన సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు ఆయన్ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, కేంద్ర నిర్ణయాన్ని విరమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పవన్ కూడా సానుకూలంగా స్పందించారు. అంతే కాకుండా ఆందోళన జరుగుతున్న శిబిరానికి స్వయంగా వెళ్ళి తన మద్దతు ప్రకటించారు. డిసిఐ ప్రయివేటు పరం కాకుండా తనవంతు కృషిచేస్తానని, కేంద్ర మంత్రులను కలిసి ఈ అంశంపై చర్చిస్తానని ఆందోళన కారులకు మాటిచ్చారు. అయితే గడ్కరీ తాజా ప్రకటనతో ఉద్యోగ సంఘాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి. సంప్రదింపులు, చర్చలు లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకోవడం దారుణమని నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వందలాది మందిని రోడ్డున పడేస్తుందన్నారు. కేంద్రం నిర్ణయం సముచితం కాదని, రాష్ట్రం నుంచి కూడా తమకు ఎటువంటి మద్దతు, సహకారం లేకపోయిందని ఆరోపించారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండి వైఖరితో ఉంటే తాము ఉద్యమాన్ని తీవ్రతరంచేయడానికి వెనుకాడమని స్పష్టంచేశారు. సంస్థను కాపాడుకొనేందుకు చివరివరకు పోరాడుతామని నేతలు వ్యాఖ్యానించారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
బుధవారం 7-2-2018

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, కృష్ణపక్షం
బ.సప్తమి ఉ.8:45 వరకు
స్వాతి మ.12:05 వరకు
వర్జ్యం సా.6:10 నుండి 7:53 వరకు
దు.ము: ప.11-44 నుండి 12-35 వరకు
రా.కా: మ.12-07 నుండి 1-40 వరకు

దండుడు రికార్డు

కార్పొరేట్ సంస్థల నుంచి అధిక మొత్తంలో నిధులు దండుకోవడంలో బీజేపీ సరికొత్త రికార్డు సృష్టించింది. **2016-17 సంవత్సరంలో** కార్పొరేట్ సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చిన **రూ.419 కోట్ల** విరాళాల్లో **83శాతం** అంటే **రూ.287.69 కోట్లు** ఒక్క బీజేపీకే దక్కాయని ఎన్నికల సంస్కరణల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వేతర సంస్థ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తెలిపింది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు దక్షిణ నజరానా అది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) వద్ద నమోదయిన **21** ఎలక్టోరల్ ట్రస్టులు, ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించే డిక్లరేషన్ల ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక.. కార్పొరేట్ సంస్థలు రాజకీయ వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకునేందుకు విరాళాలను ఒక సాధనంగా ఎలా వాడుకుంటున్నదీ, అవి విదిల్చే నిధుల కోసం బీజేపీ, కాంగ్రెస్ లాంటి పాలకవర్గ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు ఎలా పోటీ పడుతున్నదీ పూసగుచ్చినట్టు వివరించింది. రాజకీయ పార్టీలకు నిధుల లభ్యతపై పారదర్శకత, స్వచ్ఛత ఉండాలని గంభీరమైన ప్రకటనలు చేసే బీజేపీ కపట వైఖరిని ఏడీఆర్ నివేదిక కండ్లకు కట్టింది. ఇది ఈ ఒక్క సంవత్సరానికి మాత్రమే పరిమితమనుకుంటే పొరపాటు. నాలుగేండ్లుగా ఇదే ధోరణి కొనసాగుతూ వస్తోంది. బీజేపీకి ముడుతున్న ఈ నిధుల్లో చాలా వరకు రియల్ ఎస్టేట్, మైనింగ్, చమురు, విద్యుత్, కన్‌స్ట్రక్షన్, మ్యానుఫ్యాక్చరింగ్ వంటి రంగాల నుంచి వచ్చినవే. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ద్వారా కాంట్రాక్టులను, ప్రజల ఆస్తులను, సహజ వనరులను కారుచౌకగా కొట్టేయడం కోసం అవి చెల్లించుకునే ముడుపులకు మరో పేరే ఈ విరాళాలు! కార్పొరేట్ సంస్థలకూ, మోదీ ప్రభుత్వానికీ మధ్య పెనవేసుకుపోయిన అపవిత్ర పొత్తుకు ఈ ఉదంతం ఒక తిరుగులేని తార్కాణం. ఈ పొత్తును మరింత పటిష్టపరిచేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఇటీవల ఎన్నికల బాండ్ల స్కీమ్ పేరుతో సరికొత్త అంకానికి తెర తీశారు. అధికారంలో వున్న బీజేపీకి కార్పొరేట్ నిధులు దండిగా సమకూర్చేందుకు, రాజకీయ వ్యవస్థను కుబేరులు టేకోవర్ చేసేందుకు తప్ప ఈ ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ మరి దేనికీ పనికిరాదు. ఇందుకు సంబంధించిన బిల్లును ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రామిసరీ నోట్ తరహాలో వుండే ఈ ఎన్నికల బాండ్లను ఎంపిక చేసిన ఎస్‌బీఐ బ్రాంచీల్లో అమ్మకానికి పెడతారు. వెయ్యి, పది వేలు, లక్ష, పది లక్షలు, కోటి రూపాయల విలువ కలిగిన ఈ బాండ్లను కార్పొరేట్ కంపెనీలు కొనుగోలు చేసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు విరాళంగా అందజేస్తాయి. వాటిని ఆ పార్టీలు తమ అకౌంట్‌లో వేసుకుని నగదుగా మార్చుకుంటాయి. ఈ బాండ్లను ఎవరు ఇచ్చారు, ఎక్కడి నుంచి వచ్చాయి అన్న వివరాలను రాజకీయ పార్టీలు వెల్లడించనక్కర్లేదు. దర్యాప్తు సంస్థలూ దీనిని ప్రశ్నించడానికి వీల్లేదు. రాజకీయ పార్టీలకు కార్పొరేట్ల నిధుల్లో పారదర్శకతే ప్రభుత్వ లక్ష్యమైనపుడు ఆ బాండ్లను ఇచ్చిన వారి పేర్లు ఎందుకు బయట పెట్టరు? బాండ్లను ఎవరిచ్చారో ప్రజలకు తెలియకపోవచ్చుగానీ అధికారంలో ఉన్న పార్టీకి తెలియకుండా ఉండదు. అందువల్ల ప్రతిపక్ష పార్టీలకు విరాళాలు ఇవ్వకుండా కార్పొరేట్లను ప్రభుత్వం బెదిరించేందుకు కూడా ఈ కొత్త బిల్లు వల్ల అవకాశం ఏర్పడుతుంది. మొత్తంగా చూస్తే బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు వల్ల అధికార పార్టీకి లాభం చేకూరుతుంది. ఎన్నికల్లో అది విపరీతంగా డబ్బు ఖర్చు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. దేశీయ కార్పొరేట్ సంస్థలే కాకుండా, విదేశీ కార్పొరేట్ సంస్థలు సైతం రాజకీయ పార్టీలకు నిధులు ఇచ్చేందుకు వీలుగా ఎఫ్‌సీఆర్ఏ చట్టానికి సవరణలు చేపడుతున్నది. విదేశీ కంపెనీలు భారత్‌లోని తమ అనుబంధ సంస్థల ద్వారా రాజకీయ పార్టీలకు నిధులు ముట్టజెప్పడానికి ఇది వీలుకల్పిస్తున్నది. ఆయుధాలు, విమానాలు వంటి భారీ కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో వంటి పద్ధతులకు ఈ సవరణల ద్వారా చట్టబద్ధత కల్పించాలని చూస్తున్నది. భారీ కాంట్రాక్టు పొందేవారు అధికారంలో వున్న పార్టీకి పది శాతం ముడుపుల రూపంలో సమర్పించుకోవడం ఇప్పటివరకు గోప్యంగా జరుగుతోంది. ఇక నుంచి చట్టబద్ధంగానే అటువంటివి సాగించవచ్చు.

ఆవుకు ఆధార్ వివాదం కనుందా!


రాజకీయపార్టీకి తనదైన సిద్ధాంత భావజాలం వెలుగులో ఒక జెండా రంగు ఉండటం సహజమే. కానీ బీజేపీ దాన్ని వదిలేసి కాషాయ జెండాను నెత్తిన ఎత్తుకోవటంతోనే పేచీ. విభిన్న మతాలు, సంస్కృతులకు నెలవైన దేశంలో ఒక మత చిహ్నంగా ముద్రపడిన కాషాయాన్ని, ప్రతి ఇంటా పాడి జంతువైన ఆవును పవిత్రం చేసి పూజనీయమనటం వివాదాస్పదమే. దేశంలోని ప్రతి ఒక్కరికీ పన్నెండు అంకెల ఆధార్‌కార్డు ఉన్నట్లుగానే, ఇప్పుడు ఆవులకూ ఆధార్ నెంబరు ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతి ఒక్కరికీ ఆధార్‌కార్డు తప్పనిసరిచేసి, అన్నింటికీ అనుసంధానం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై దేశంలో అనేకస్థాయిల్లో చర్చలు, వ్యతిరేకతలు వ్యక్తమవుతున్న తరుణంలో, పశువులకూ గుర్తింపు నెంబర్ ఇచ్చేందుకు సన్నద్ధమవటం గమనార్హం.

పశుసంపదకు యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్ ఇవ్వడం ద్వారా పశుసంపద, దేశ సంపద పెరిగేందుకు కృషిచేస్తామని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ చెప్పుకొస్తున్నది. దీనికోసం తాజా బడ్జెట్‌లో రూ.50 కోట్లు వెచ్చించింది. ఒక్కో ఆవు గుర్తింపు కార్డుకు ఎనిమిది నుంచి పది రూపాయలు ఖర్చుచేస్తూ, మొదటి దఫాగా నాలుగుకోట్ల ఆవులకు నెంబర్ ఇచ్చేందుకు సమాయత్తమవుతున్నది. మొదట ఈ ప్రతిపాదనను 2015లో తీసుకొచ్చినా ఆధార్ కార్డుపై జరుగుతున్న వాద,వివాదాల కారణంగా కావచ్చు ఇన్నాళ్లు ఆచరణలోకి రాలేదు. ఇప్పు డు తాజా బడ్జెట్‌లో నిధులు కేటాయించి పశుసంపద గణన, సంరక్షణ పేరిట దానికి తెరతీశారు. ఇప్పటికే ప్రతి ఒక్కరికీ ఆధార్ తప్పనిసరి చేసి, అన్నింటికీ అనుసంధానం చేయటం పట్ల తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న మోదీ ప్రభుత్వం, ఆవులకూ అలాంటి



గుర్తింపు నెంబర్‌ను ఇవ్వటానికి ప్రయత్నించటం చర్చనీయాంశమవుతున్నది. ఇప్పటికే వ్యక్తిగత సమాచారం గోప్యత పట్ల ఆధార్‌పై విశ్వాసం లేక కాంగ్రెస్, తృణముల్ పార్టీల నేతలు తమకు ఆధార్‌కార్డు అవసరం లేదని, అందులో తమ వివరాలు నమోదు చేసుకోబోమని తెగేసి చెప్పారు. మరోవైపు గో రక్షణ పేరిట వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఇది కాషాయీకరణ మాత్రమేననే విమర్శలూ వినిపిస్తున్నాయి. కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన నాటి నుంచి హిందుత్వ శక్తుల విజృంభణ అనేక రూపాల్లో కొనసాగుతున్నది. అందులో గోరక్షణ ఒకటి. ఆవు పవిత్రమైనదని, పూజనీయమైనదని గో రక్షకులు బయలుదేరారు. గోరక్షకుల పేరు తో వివిధ రాష్ట్రాల్లో ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్‌శక్తులు పేట్రేగిపోయి దాడులకు తెగబడటం జరుగుతున్నవి. గోమాంసం తన ఇంట్లో దాచుకున్నాడన్న నెపంతో అఖ్లాక్ అనే వ్యక్తిపై దాడిచేసి హత్య చేసిన ఉదంతం మొదలు దేశవ్యాప్తంగా అనేక దాడులు జరిగాయి. ఆహారపు అలవాట్లనూ నిర్దేశిస్తున్నారు. ఆవులను కబేళాలకు తరలిస్తున్నారని, ఆవు చర్మం కలిగి ఉన్నారని, గోమాంసం తింటున్నారనీ ఇలా ఆవును రక్షించుకునే పేరుతో మనుషులను బలితీసుకుంటున్న తీరు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నది. విభిన్న మతాలు, జాతుల సహజీవనం కలిగిన గ్రామీణ, పట్టణ ప్రాంతం అనుమానం, అసహనం, భయం నీడలో మగ్గిపోతున్నాయి. ఇలాంటి సంక్లిష్ట సామాజిక వాతావరణంలో మోదీ ప్రభుత్వం ఆవులకూ ఆధార్ నెంబర్ అంటూ సరికొత్త కార్యక్రమం చేపట్టడం మెజార్టీ వాద అనుకూల చర్యగా విమర్శలకు తావిచ్చే దే. 2022 నాటికి వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంలో పశుగణాభివృద్ధికి పెద్దపీట వేసి పాడిని పెంపొందించటం లక్ష్యంగా చెప్పారు. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న వ్యవసాయక సమాజంలో పశుసంపదను వ్యవసాయంతో విడదీసి చూడలేం. వాస్తవమే. అయితే పశుసంపద పెంపు, సంరక్షణకు వాటికి అవసరమైన పశుగ్రాసం, సంరక్షణ, పునరుత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. శాస్త్రీయ పద్ధతిలో మేలు జాతి పాడి పశువులు, గేదెల పెంపుదలకు ప్రత్యేక కార్యాచరణను ప్రవేశపెట్టాలి. దేశంలో పశుగణాభివృద్ధికి కేవలం 200 కోట్లు కేటాయించి దాంతోనే వ్యవసాయ ఆదాయం పశుసంపదతో రెట్టింపు అవుతుందని చెప్పటం ఉత్త మాట లుగానే భావించాలి. ఆశ్చర్యకరమైన అంశమేమంటే ఆవులకు యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్ ఇవ్వటం ద్వారా పాల ఉత్పత్తి 20 శాతం పెరుగుతుందని అనటం హాస్యాస్పదం. ప్రధానిగా మోదీ ఏమి చెప్పినా ఆయన అను యాయులు మాత్రం కాషాయీకరణను బాహాటంగానే చేపడుతున్నారు. అలాగే 1939లో నిర్మించిన చరిత్రాత్మకమైన ఖైసర్‌భాగ్ పోలీస్‌స్టేషన్‌కు కాషాయరంగును వేశారు. ఎప్పుడు అధికారం మారినా మొదట రంగు మారేది రోడ్డు రవాణా బస్సులేననేది చెప్పాల్సిన పనిలేదు. యూపీలో గత పదిహేనేండ్లలో బస్సులు ఊసరవెల్లుల్లా రంగులు మారుతున్నాయి. మొదట బీఎస్పీ అధికారంలోకి వచ్చినవెంటనే నీలం, తెలుపు రంగుల్లోకి మారాయి. సమాజ్‌వాదీ పార్టీ అధికారంలోకి రాగానే ఎరుపు, ఆకుపచ్చ వర్ణంలోకి మారిపోయాయి. ఇప్పుడు యోగీ ఆదిత్యనాథ్ రాకతో అవి కాషాయంలోకి మారిపోతున్నాయి. గమనించాల్సిన విషయమేమంటే చివరికి లక్నోలోని హజ్ కార్యాలయాన్నీ వదలలేదు. దానికీ కాషాయ రంగుపులిమి, కాషాయం కాంతికీ, శక్తికీ సంకేతమని మైనారిటీ వ్యవహారాల మంత్రి మొహసిన్ రజా సమర్థించుకున్నారు! రాజకీయపార్టీకి తనదైన సిద్ధాంత భావజాలం వెలుగులో ఒక జెండా రంగు ఉండటం సహజమే. కానీ బీజేపీ దాన్ని వదిలేసి కాషాయ జెండాను నెత్తిన ఎత్తుకోవటంతోనే పేచీ. విభిన్న మతాలు, సంస్కృతులకు నెలవైన దేశంలో ఒక మత చిహ్నంగా ముద్రపడిన కాషాయాన్ని, ప్రతి ఇంటా పాడి జంతువైన ఆవును పవిత్రం చేసి పూజనీయమనటం వివాదాస్పదమే. ఇలాంటి చర్యలు సర్వజనుల సంక్షేమం కోసం అధికారం నెరిపే పార్టీకి, వర్గాలకు అనుసరణీయం కాదు. ఇది గర్హనీయం.

బుద్ధుడు సందేశాలు



ఏది మంచి అనిపిస్తే అది చేయండి

విశ్రాంతి తీసుకొన్నాడు. మరునాడు కశ్యపుడు బుద్ధుని వద్దకు వెళ్ళి బయటకు ఎందుకు రాలేదని అడిగాడు. "నేను రాకుంటే బాగుంటుందని మీరు తలచలేదా?" అన్నాడు బుద్ధుడు. కాశ్యపుడు నివ్వెరపోయాడు. తన మనస్సులోని ఆలోచనలను కూడా తెలుసుకొన్నాడే, అయినా నా అంతటి పవిత్ర తపస్వి కాదులే, అని సర్ది చెప్పుకొన్నాడు. అప్పుడు బుద్ధుడిలా అన్నాడు: "మీరు సత్యాన్ని చూడగలిగినా, అసూయ మూలాన దానిని ఆమోదించలేకున్నారు. అసూయ పవిత్రమైనదంటారా? అహంకారంలో అసూయ చిట్టచివరి అంశం. అది మీ మదిలో ఇంకా మిగిలి పోయింది. మీరు పవిత్రులు కారు. సత్య పథంలో మీరు ప్రవేశించ లేదు." కశ్యపుని మనస్సులోని ప్రతిఘటన అంతరించింది. అసూయ అదృశ్యమైంది. బుద్ధునికి తలవంచి నమస్కరించాడు, "ప్రభూ! మీరే మా ఆచార్యులు. నాకు దీక్షనిచ్చి పుణ్యం కట్టుకోండి." అని ప్రార్థించాడు. "ఈ జటాధారులకు నాయకుడివి. నీ ఉద్దేశాన్ని వారికి తెలియజేయి. వారేమంటారో ఆలకించు," అన్నాడు బుద్ధుడు. కశ్యపుడు అలాగేనని రుషుల వద్దకు వెళ్ళి, "నేను శాక్యముని శిష్యుడిగా ఆధ్యాత్మిక జీవనం కొనసాగించాలని అనుకొంటున్నాను. మీకు ఏది మంచిదని తోస్తే అది చేయండి," అన్నాడు. వారు కశ్యపునితో, "మీరు బౌద్ధ సంఘంలో చేరితే, మేమూ మీ మార్గాన్నే అనుసరిస్తాం. శాక్య ముని పట్ల మాకున్న అభిమానం గాఢమైనది," అన్నారు. తదనంతరం జటాధారులందరూ అగ్ని పూజకు సంబంధించిన సామగ్రిని నదిలో పారవేసి, తథాగతుని వద్దకు వెళ్ళారు. కశ్యపునికి ఇద్దరు సోదరులున్నారు. అధికార ప్రాభవంగల బలమైన ప్రజా నాయకులు, వారు నదికి దిగువన తీరంలో నివసిస్తున్నారు. అగ్ని ఆరాధనకు సంబంధించిన సామగ్రి నదిలో కొట్టుకు రావడం చూసి కశ్యపునికేదో అయ్యిందని వారు కంగారు పడ్డారు. తమ బంధు జనంతో ఉరుబిల్వ వచ్చి విచారించారు. జరిగిందేమిటో తెలుసుకొని వారందరూ బుద్ధుని వద్దకు వెళ్ళారు. బుద్ధుడు వారికి అగ్నిని గురించి ప్రవచనం ఇచ్చాడు.

"మండుతున్న అగ్నిని మీరు ఆరాధిస్తున్నారు. కాని అన్నీ మండుతున్నాయి. కళ్ళు మండుతున్నాయి. ఇంద్రియాలు మండుతున్నాయి. మీ ఆలోచనలు మండుతున్నాయి. ఇవన్నీ కామాగ్నితో మండుతున్నాయి. కోపం ఉంది.

దిన ఫలాలు

బుధవారం -7-2-2018

మేషం: శ్రమకు తగిన ప్రతిఫలం దక్కదు. జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. కొత్త మిత్రుల పరిచయమవుతారు.

వృషభం: ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలి. కీలక విషయాలలో తొందరపాటు నిర్ణయాలు తగదు. కుటుంబంలో ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తారు.

మిథునం: కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. కీలక సమయంలో మిత్రులు సాయం అందిస్తారు. పోటీపరీక్షలలో నిరుద్యోగులు విజయం సాధిస్తారు.ఆనందంగా గడుపుతారు.

కర్కాటకం: కుటుంబంలో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. నూతన గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ప్రయాణాలలో కొత్త మిత్రులు పరిచయమవుతారు.

సింహం: కొత్త పరిచయాలు పెరుగుతాయి. నిరుద్యోగుల ప్రయత్నాలు సఫలమవుతాయి. విందువినోదాలలో పాల్గొంటారు. విలువైన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

కన్య: కొన్ని వ్యవహారాలలో ఏర్పడిన ఆటంకాలను కొంత వరకు అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

తుల: రుణ భారం తొలుగుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు. సంతానానికి విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

వృశ్చికం: చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. విలువైన వస్తువులు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు.

ధనస్సు: రుణ వత్తిడి నుంచి విముక్తి లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణాలు తప్పవు. కొత్త మిత్రుల పరిచయం ఉంటుంది. ఉద్యోగులకు ఎదురైన ఒడిదొడుకులు సమసిపోతాయి.

మకరం: బంధువుల నుంచి ఒత్తిడి ఎదురైనా అధిగమిస్తారు. ఇతరుల విషయాలకు, వివాదాలకు దూరంగా ఉండాలి. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి.

కుంభం: చేపట్టిన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఆత్మీయులతో సంతోషంగా గడుపుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వివాదాలు పరిష్కారమవుతాయి.

మీనం: వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. చిన్ననాటి మిత్రుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆస్థి లాభం పొందుతారు.అనుకూలంగా ఉంటుంది.

అందం



కొబ్బరినూనె ఉందిగా

మనింట్లో ఎప్పుడూ అందుబాటులో ఉండే వస్తువుల్లో కొబ్బరినూనె కూడా ఒకటి. దాంట్లో ఉండే ఆయుర్వేద గుణాలు జుట్టు, చర్మ సౌందర్యానికి మేలు చేస్తాయి. సౌందర్య ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా దీన్ని వాడి చూడండి.

- బాడీలోషన్ అయిపోతే స్నానం అయ్యాక కొబ్బరినూనె రాసుకొని చూడండి. అది మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. కాస్త జిడ్డుగా అనిపించినా తర్వాత అది చర్మంలోకి ఇంకిపోయి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇది రాసుకోవడం వల్ల చర్మం తాజాగా ఉంటుంది.
- కొన్ని సార్లు కళ్లకు రాసుకున్న కాటుకా, ఐలైనర్ ఒక పట్టాన వదలవు అలాంటప్పుడు దూది ఉండను కొబ్బరినూనెలో ముంచి కళ్లపై అద్ది చూడండి. ఆ తర్వాత చల్లని నీటితో ముఖం కడుక్కుంటే సరిపోతుంది.
- ఇది పెదాలకు కావల్సిన తేమను అందిస్తుంది. లిప్‌బామ్‌కు బదులు కాస్త కొబ్బరినూనె రాసుకుంటే పెదాలు పొడిబారడం తగ్గుతుంది.
- కొబ్బరినూనె, తేనెను సమపాళ్లలో తీసుకుని ముఖానికి పూతలా వేసుకోవాలి. పది నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేయండి. దీని వల్ల ముఖంలో కొత్త మెరుపు వస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే విటమిన్-ఇ వల్ల చర్మం మృదువుగా కూడా మారుతుంది.

చరిత్రలో ఫిబ్రవరి 7

1812: ప్రసిద్ధ ఆంగ్ల నవలా రచయిత చార్లెస్ డికెన్స్ జననం.
1877: ప్రముఖ ఆంగ్ల గణిత శాస్త్రవేత్త జి. హెచ్. హార్డీ జననం.
1897: ప్రముఖ ఇటాలియన్ భౌతిక శాస్త్రవేత్త గెలీలియో ఫెరారిస్ మరణం.
1969: స్వాతంత్ర్య సమరయోధులు, చరిత్రకారులు మరియు చలనచిత్ర దర్శకులు ఆమంచర్ల గోపాలరావు మరణం.
1990: సోవియట్ యూనియన్ యొక్క 70 సంవత్సరాల సార్వభౌమిక అధికారం విచ్ఛిన్నమయింది.
1888: ప్రసిద్ధ రచయిత వేటూరి ప్రభాకరశాస్త్రి జననం.

వేటూరి ప్రభాకరశాస్త్రి, (ఫిబ్రవరి 7, 1888 - ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకుడు, చరిత్ర కారుడు, రచయిత, విమర్శకుడు, రేడియో నాటక రచయిత తెలుగు, సంస్కృత పండితుడు. చరిత్రలో లభ్యమౌతున్న మొట్టమొదటి తెలుగు పదము నాగబు అని కనుగొన్నది ఈయనే. సాహిత్య చరిత్ర ఆ జాతి మనోవికాస వైభవానికి చిహ్నం. వేటూరి ప్రభాకరశాస్త్రి గారి వంటి వ్యక్తి ప్రపంచ సాహితీ చరిత్రకు ప్రకాశము వంటి వారు. ఆయన వట్టి మేధావి కాదు..తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలు మోసిన కూలీ! ఆయన వట్టి రచయిత కాదు..విమర్శనా వ్యాస రచనకు ఆద్యుడు. పన్నెండో ఏటే పరభాషలో కవితా సుమాలు వెదజల్లిన అనన్యుడు. ఈయన తెలుగుభారతీ సంతానములో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.



ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళేపల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు మూడవ సంతానముగా 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ఈయనకు నలుగురు సోదరులు, నలుగురు సోదరీమణులు. తండ్రి సుందరశాస్త్రి ఆయుర్వేద వైద్యుడు. ప్రభాకరశాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామములోనే సాగినది, తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చుకొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించాడు. 16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరాడు. బందర్లో విద్యాభ్యాసము చేస్తున్న కాలములో ఈయన కొండా వెంకటప్పయ్య మరియు వల్లూరి సూర్యనారాయణ రావుల ఇంట నివసించాడు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోదగోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ఆ తరువాత ప్రభాకరశాస్త్రి చెప్పుకున్నాడు.

తిరుమల చరితామృతం

శాస్త్రంపై ఆధారపడక తప్పదు

పాస్‌లు ఇచ్చే ప్రక్రియలో, ఆలయ ప్రసాదాలకు సరకులు కొనే విషయంలో, ఇతర అభివృద్ధి పనులు నిర్వహించేటప్పుడు కూడా లంచాలు తీసుకుంటున్నారని కొన్ని సందర్భాలలో విన్నాం. వారికి భగవంతుడు ఆ అవకాశం ఎందుకు ఇచ్చాడు? అలాంటి వారిని అక్కడ ఎందుకు నియమించాడు?

ఉద్యోగులు సరే - మరి పాలకవర్గం? భక్తిలేనివారినో, లేదా రాజకీయ కారణాలతో ఈ ఆధ్యాత్మిక విషయాలలో అంత నమ్మకం లేనివారినో పాలకమండలిలో నియమించడం ఏమిటి, కొన్ని సందర్భాలలో వారిలో కొందరు దర్శనం పాస్‌లు టిక్కెట్లు నల్లబజారులో అమ్ముకోవడం ఏమిటి, అనర్హులు, భ్రష్టాచారులైన కొందరు ఉద్యోగుల విషయంలో వారు వత్తాసు తీసుకోవడం ఏమిటి? సంభారాల కొనుగోళ్లలో, కొన్ని కాంట్రాక్టులతో కొందరు దేవుని సొమ్ము అన్న భీతి లేకుండా కక్కుర్తి పడటం ఏమిటి అలాంటి వారు చాలా మంది పట్టుబడకుండా పోవడం ఏమిటి.. లాంటి ఆలోచనలు భక్తులకు కలుగుతుంటాయి.

ఎంతో శ్రమపడి,మొక్కులు మొక్కి, ముడుపులు కట్టి కొండకి వస్తే, సామాన్య భక్తునికి మహా లఘుదర్శనం చేసి, దానిని కూడా మందలో తోసేసినట్లు క్షణం కూడా దర్శనం చేయనీయకుండా జయవిజయులు ముందునుంచే తోసేసి పంపడం ఏమిటి?బంగారువాకిలి దగ్గర మణిమండపం (ఘంటామండపం) లోకి రాకముందే క్యూలైన్ బాగా కుక్కేసి, అటూ ఇటూ ఆడ/మగ (వాలంటీర్ల)సొట్లను పెట్టి, అన్ని వైపుల నుండి తోస్తూ, పెద్దాచిన్న, ఆడామగా తేడా లేకుండా ఆ తొయ్యడాలేమిటి? ఇదంతా ఆ భగవంతుని ముందు జరుగుతుంటే ఆ భగవంతుడు చూస్తున్నాడా? లేక కర్పూరనామం కళ్లు కప్పేస్తే చూడనట్లు ఉండిపోతున్నాడా? మరి ఈ అధికారులను ఎందుకు మందలించడు? అక్కడ సాక్షాత్తు భగవంతుడే నిల్చొని ఉన్నాడన్న నమ్మకంతో భక్తులు వెళ్తుంటే ఆయనెలా ఊరుకుంటున్నాడు?

అవన్నీసరే - దొంగతనం చేసో, దోపిడి చేసో, లంచాలు తీసుకునో, సమాజాన్ని మోసం చేసో నల్లధనం సంపాదించి, అన్యాయపు సొమ్మును తన కర్మఫలంలో



భాగంగా ఇచ్చినట్లు, భగవంతుని హుండీలో వేస్తుంటే ఆయనెలా సహిస్తున్నాడు? అటువంటి నికృష్టపు డబ్బుతో కిరీటాలు, ఆభరణాలు చేయిస్తే, అవి ఆయనెలా ధరిస్తున్నాడు?

ఆలయంలో భక్తులకు కొందరు అధికారులు, అర్చకులు చెయ్యి చాచటం ఏమిటి? ధనికులను ఇండ్లకు పిలిపించుకొని స్వామివారి గంధం, కర్పూరం, ప్రసాదాలిచ్చి బహుమానాలు, అర్చకులూ కొందరు పెద్ద అధికారులు తీసుకోవడం ఏమిటి? వైకుంఠంలో జరగాల్సిన పనులేనా? మరి తిరుమలను కలియుగ వైకుంఠం అంటారే!

అక్కడ దేవుడున్నాడా? వుంటే ఇలా ఎందుకు జరుగుతుంది. కృష్ణదేవరాయలు, ఇతర మహాభక్తులు ఇచ్చిన ఆభరణాలు శతాబ్దాల క్రితమే మాయమవడమేమిటి? ఆర్కాటు నవాబు, ఈస్టిండియా కంపెనీవారు హుండీని కొల్లగొట్టి భక్తులిచ్చిన కానుకలన్నీ తీసేసుకుంటుంటే, ఆ వడ్డీ కాసులవాడు ఏం చేస్తున్నాడు? ఎంతోమంది భక్తులు, మొక్కుకొని వేయాల్సింది హుండీలో వేయకుండా వుంటే, వడ్డీతో సహా ముక్కు పిండి వసూలు చేసిన ఎన్నో సంఘటనలు భక్తులకు జరగ్గా విన్నాం కదా!

హిందూ దేవాలయాన్ని నాశనం చేస్తున్నప్పుడు ముసల్మానులను ఎందుకు నిగ్రహించలేదు? అమ్మవారి ఆలయం తిరుచానూరులో, తన అన్న గోవిందరాజుల ఆలయం తిరుపతిలో విగ్రహాలతో సహా నాశనం చేసిన దుర్మార్గులను ఎందుకు శిక్షించలేదు? తిరుపతి గోవిందరాజుల గుడిలో పార్థసారథి సన్నిధిలో గోడ వెనుక రుక్మిణీ సత్యభామాసమేతంగా వందల సంవత్సరాల ఎందుకు దాక్కున్నాడు? చేతకాకనా..? ఇలా ఎక్కడలేని అనుమానానికి తావిచ్చే ప్రశ్నలు.. సమాధానాలు లేవా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలన్నా భగవంతుని లీలు చేసుకోవాలన్నా కొంత శాస్త్రజ్ఞానం కావాలి. శాస్త్రసూక్ష్మం తెలియకపోతే భగవంతుని విపరీతంగా అసమర్థుడనో, భక్తసులభుడు కాడనో, భక్తులకంటే అన్యాయం చేసేవాళ్లనే ఆదరించేవాడనో, లేదా కలికాలంలో ఆయన ప్రభావం సన్నగిల్లుతోందనో భావించి అంధతమస్సుకు వెళ్లే ప్రమాదం వుంది.

కనుక ఈ విషయాల్లో శాస్త్రం ఏం చెబుతోంది. పైన చెప్పినట్లు జీవులెందుకు ప్రవర్తిస్తారు? వారిని ఉపేక్ష చేస్తున్నాడన్న భావాన్ని భగవంతుడు ఎందుకు కలగజేస్తున్నాడు? భగవంతుని పాలనలో న్యాయం ధర్మం లేవా? అన్న ప్రశ్నలు ఈనాటివి కావు.యుగయుగాలుగా వస్తున్నవే! ఎన్నో సందార్భలు రామాయణ భారత, భాగవత పురాణాల్లో చూస్తాం.ఉపనిషత్తులు, వేదాల మాట సరేసరి..

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
బుధవారం 7-2-2018

7న కలెక్టరేట్ ముట్టడి

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాదిగలకు ఇచ్చిన హామీని నిలుపుకోలేదని ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు కట్టమూరి మంగరాజు ఆరోపించారు. మంగళవారం ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఉదయం పెద్ద సంఖ్యలో ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కలెక్టర్ ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమల్, రవిబాబు, కొండలరావు, చిన్న, కనకరాజు, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే పనులు పూర్తి చేయండి: ఎమ్మెల్యే బండారు

గాజువాక : న్యూస్ లీడర్

జీవియంసి పరిధిలో ఉన్న పెందుర్తి అసెంబ్లీ సెగ్మెంట్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బాగంగా సోమవారం జీవియంసి జోన్-5 కార్యాలయంలో జెడ్సీ చక్రధర్‌రావు అధ్యక్షతన జరిగిన అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని జరుగుతున్న అభివృద్ధి పనులకు సంభందించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ప్రధానంగా వేసవి కాలం వస్తున్న నేపద్యంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు వచ్చే ప్రమాధం ఉందని, త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని, ఎలక్ట్రికల్ సమస్యలు తీర్చాలని,జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలపై ఆరాతీసారు. నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కమిటీలతో చర్చించారు. మూసిడి విభాగం ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పధకాలు ఏవిధంగా లబ్దిదారులకు అందుతున్న విదానాన్ని అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రసాదరాజు, ఇఇ నాగేశ్వరరావు, ఎయం హెచ్ఓ డా. జయరాం, ఎపి ట్రాన్స్‌కో డిఇ కెవి రమణ మూర్తి ఇతర విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.




అధికారులతో సమావేశమైన పెందుర్తి ఎమ్మెల్యే బండారు



సెజ్‌లో కేంద్ర బృందం పర్యటన మంగళవారంతో ముగిసింది సోమవారం సెజ్ లో సమీక్ష సమావేశాలు నిర్వహించినా కమిటీ ప్రతినిధులు మంగళవారం సీఈటీపీ ప్లాంట్ నిర్మాణం పరిశీలించారు. ప్లాంట్ ఎప్పుడు నిర్మిస్తారో తెలపమని ప్లాంట్ సామర్థ్యం వంటి అంశాలపై సమీక్షించారు. వీటితోపాటు ఇతర నిర్మాణాలను పరిశ్రమలు కూడా పరిశీలించారు ఉత్పత్తులు ప్రారంభించిన పరిశ్రమల వివరాలు ఆరా తీశా కమిటీలో ఎన్‌కే వర్మ, ఎంవి రమణ మూర్తి కుమార్ దీనబంధు తదితరులు పాల్గొన్నారు.

-న్యూస్‌లీడర్, అచ్యుతాపురం

రాష్ట్ర బంద్‌కు సహకరించాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం ప్రభుత్వం బీజేపీ తీవ్ర అన్యాయం చేసిందని, ప్రజలందరూ ఐక్యంగా ఎదుర్కొని ఈ నెల 8న నిర్వ హించనున్న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని మధురవా కమ్యూనిస్టు పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు స్థానిక సీపీఐ కార్యాలయంలో బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అందుకు గాను ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న బంద్‌కు అన్ని పార్టీలతో పాటు ప్రజల మద్దతు కూడా వుండాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వెలంగనీరావు, సత్యనారాయణ, పైడితల్లి, రాజ్‌కుమార్, గురుమూర్తిరెడ్డి, మేగారావు తదితరులు పాల్గొన్నారు.

హెూమీబాబా హాస్పటల్‌లో నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి



గాజువాక, న్యూస్‌లీడర్: స్థానికులకు ఉపాధి, ఉద్యోగ నియమకాల్లో మొండి వైఖరి అవలంభిస్తున్న అగనంపూడి హెూమీ బాబా క్యాన్సర్ హాస్పత్రి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కారు చౌకగా కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను ఇక్కడి నిర్వాసితులు బాబా హెూమీ క్యాన్సర్ హాస్పటల్‌కి ఇవ్వడం జరిగిదని, 2014 భూమి పూజకు వచ్చిన సుబ్బరామిరెడ్డి స్థానిక నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు కోరగా అప్పటి పాత్రికేయ సమక్షంలో తప్పనిసరిగా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ఆయన ఇప్పుడు మొహం చాటేసుకొని తిరుగుతున్నారని, వారి ఆసుపత్రి యాజమాన్యం స్థానికుల ఉపాధి కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కావున ఈ విషయంలో చొరవ తీసుకొని ఉపాధి కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే పల్లా సానుకూలంగా స్పందించి హెూమీ బాబా క్యాన్సర్ హాస్పత్రి, ఏపీఐఐసీ కేటాయించిన భూముల్లో ఏర్పాటు చేసే పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగి యువతి యువకులకు ఉపాధి కల్పనకై ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ పోరాట కమిటీ నాయకులు కసిపల్లి శ్రీనివాసరావు, కర్రి దశేంద్ర, దొప్ప వెంకటరమణ, జంపా రాజేష్, గునుపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం



శ్రీనివాసునికి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని సీతానగరం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు మంగళవారం నిర్వహించిన శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం కనులపండువగా జరిగింది. టీటీడీ, దేవాదాయ శాఖ ఆర్థిక సహాయంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణానికి ముందుగా ప్రాంగణంలో హరికథా కాలక్షేపం, అన్నమయ్య సంకీర్తనలు ఆహుతులను ఆకర్షించాయి. తిరుపతిలో నిర్వహించినట్లుగా ఇక్కడ కళ్యాణం నిర్వహించడంతో ప్రజలు భక్తి శ్రద్ధలతో గోవిందనామంతో కళ్యాణాన్ని వీక్షించారు. ఈ కళ్యాణంలో శ్రీనివాస కళ్యాణ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రభాకర్ దంపతులు కళ్యాణంలో కూర్చొని శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తర కోస్తా ధర్మ ప్రచారక్ రేజేటి నర్సింహాచార్యులు, డైరెక్టర్ వి.సుధాకర్, గ్రామ సర్పంచ్ గంగుపాము రామలక్ష్మి దంపతులు, జిల్లా సలహా కమిటీ సభ్యులు గంగుపాము నాగేశ్వరరావు, మండల సలహా కమిటీ కన్వీనర్ శ్రీరామదాసు గోవిందు దంపతులు, దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దుర్గారావు, గణేష్, గ్రామ పెద్దలు నర్సింగరావు, అనకాపల్లి డివిజన్ ప్రచారక్ ఎ.గంగాధర్, ధర్మ ప్రచారక్ జి.తాతారావు, ఆర్ట్ లివింగ్ నుంచి వచ్చిన రవిశంకర్ గురూజీ శిష్యులు, టీటీడీ బృందం, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

అందరి సహకారంతోనే బంద్ విజయవంతం

ఆమ్ ఆద్మీపార్టీ కన్వీనర్ కొణతాల హరినాథబాబు



మాట్లాడుతున్న హరనాథబాబు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టినటు వంటి బడ్జెట్‌ను విశాఖ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖ రైల్వే జోన్ గురించి ప్రస్తావించకపోవడం అన్యాయమని ఆమ్ ఆద్మీపార్టీ అనకాపల్లి పట్టణ కన్వీనర్ కొణతాల హరినాథబాబు అన్నారు. మంగళవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన చట్టంలో ప్రవేశపెట్టిన ఏ ఒక్క హామీని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. దీనికి నిరసనగా ఈ నెల 8న జరగబోవు రాష్ట్ర బంద్‌కు అనకాపల్లి పట్టణంలో గల వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అఖిలపక్షపార్టీలు బంద్‌కు ఇచ్చిన పిలుపు తమ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాపూరి రవికుమార్, అడ్డబోయిన నారాయణరావు, కె.మోహన్‌రావు, ఎం.జగదీష్, ఎస్.శేఖర్, ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్: గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని మండలంలోని వాడ్రాపల్లి గ్రామస్థులు కోరారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ జి.రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో ఇరువర్గాలకు చెందిన నాయకులు అన్నీ ఉన్నవారికే ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇస్తున్నారన్నారు. కూలీ పని చేసుకొనేవారికి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఇక్కడి నాయకులను అడిగితే పట్టించుకోవడం లేదన్నారు.

దీనిపై తమరు స్పందించి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి వెంకటసన్యాసిరావు, బి.నాగేశ్వరరావు, మళ్ల యల్లయ్యనాయుడు, కె.సునీత, కాంగ్రేగుల జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ ధర్నా

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:

ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తుమ్మపాల పీహెచ్‌సీ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ధర్నానుద్దేశించి యూనియన్ జిల్లా కన్వీనర్ ఎస్. అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు 2018-19 సంవత్సరం బడ్జెట్‌లో అవసరమైన నిధులు పెంచాలని, కనీసవేతనం నెలకు ఆరువేలు ఇవ్వాలని, కార్మికులుగా గుర్తించాలని, పథకాల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. పెన్షన్ మూడువేలు ఇవ్వాలని, పీఎఫ్, గ్రాట్యూటీ, వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, అర్హులైన వారిని రెండవ ఏఎన్ఎంలుగా తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరిడమ్మ , చంద్రలక్ష్మి, పూర్ణిమ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

8న బంద్‌ను జయప్రదం చేయండి



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మనోగతాన్ని దెబ్బతీసిన బీజేపీ ప్రభుత్వానికి మోడికి బుద్ధి చెప్పవలసినవసరం రాష్ట్ర ప్రజలకెంతయినా ఉందని టీడీపీ, బీజేపీ పార్టీలు ప్రజలను మోసం చేసాయని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ద్వారానికిన కాంగ్రెస్ పార్టీ ధర్నాకు పిలుపునిచ్చింది. అందుకు గోపాలపట్నం పెట్రోలు బంకు కూడలిలో రాస్తారోకో నిర్వహించి వాహనాలు నిలుపుచేసి నిరసన గళమెత్తారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఆంధ్ర రాష్ట్రానికి 10 ఏళ్ళ హెూదా ఇస్తే బీజేపీ 15 ఏళ్ళు ఇస్తానని రాష్ట్రానికి కావాల్సిన అన్ని అందజేస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రగల్భాలు పలికిన వారు ఈ రోజు బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా అన్యాయం చేసిందన్నారు. రైల్వేజోన్ మాటే లేదు. పోలవరం విషయమే గుర్తు లేదు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు లేవు పూర్తిగా ఆంధ్రప్రదేశ్ విషయమే మరచిపోయి అభివృద్ధి చెందిన రాష్ట్రాలకే మరల వరాలు ప్రకటించి తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్పే సమయం దగ్గరలోనే ఉందన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా మాట్లాడుతూ బీజేపీ, తెలుగుదేశం నాయకుల తిట్ల పురాణం తప్పితే రాష్ట్రానికి కావాల్సిన నిధుల కోసం ప్రత్యేక హెూదా కోసం మాట్లాడుకోవడం లేదన్నారు. ఇవన్నీ విశాఖ ప్రజలు గమనిస్తున్నారని మీకు రోజులు దగ్గర పడ్డాయని ఆంధ్రుల అభిమానాన్ని తాకట్టు పెట్టిన మిమ్మల్ని ప్రజలు క్షమించరన్నారు. బీజేపీ, టీడీపీ మెడలు వంచైనా రాష్ట్రానికి కావాల్సినవి కాబోయే ప్రధాన మంత్రి రాహులు గాంధీ సాధిస్తామని రఘువీరారెడ్డి ఆదేశాల మేర ప్రజల్లో చైతన్యం తెచ్చి మీ గద్దెలు కూలుస్తామన్నారు.

8న బంద్: ఈ నెల 8న ఆంధ్రా బంద్‌కు కాంగ్రెస్, వామపక్షాలు బంద్‌కు పిలుపునిచ్చామని ఈ బంద్‌లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలకు చేసిన మోసపూరిత వాగ్దానాలపై నిలదీయాలన్నారు. విశాఖ రైల్వేజోన్, పోలవరానికి నిధులు సాధించేలా బంద్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, నాయకులు రవి, అప్పలరాజు, బురెడ్డి గోపి, కంపర సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి సోదదాసి సుదాకర్, నాగూర్, గేదెల మురళీకృష్ణ, 68 వ వార్డు అధ్యక్షుడు గునిశెట్టి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బీసీల ఐక్యత వర్ధిల్లాలి

దాసరికుల సంఘ సమావేశంలో దువ్వారపు



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: దాసరి సంక్షేమ సంఘం మొదటి వార్షికోత్సవ సమావేశం గోపాలపట్నంలో జరిగింది. జిల్లా అధ్యక్షుడు కోనేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షులు దువ్వారపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంఘాలన్నీ ఐక్యతంగా ఉన్నప్పుడే అన్నీ సాధించుకోవచ్చన్నారు. 32 కులాలతో విశాఖ అంబేద్కర్ భవనంలో ఈ నెల 18న మహాసభ ఏర్పాటు చేశామని అందులో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో బీసీలందరూ ఒక్కటిగా ఉన్నామని తెలియ చెప్పాలన్నారు. దాసరి కులాన్ని ఎంబీసీ జాబితాలో చేర్చారని దీంతో మరిన్ని అవకాశాలు వస్తాయన్నారు. అధ్యక్షులు కోనేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ దాసరి కులం రాజకీయ, ఉద్యోగ, ఆర్థికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉందని నిరుద్యోగులు చాలా మంది ఉన్నారని కొన్ని కులాల ఆదిపత్యంతో దాసరి కులం పూర్తిగా వెనుకబడిందని దాసరి కులాన్ని ఎస్టీలో చేర్చే విధంగా రాష్ట్ర అధ్యక్షులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్యదర్శి నరవ పైడిరాజు, కార్మికసంఘాల ప్రతినిధి పొన్నాడ మోహనరావు, దాసరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి సత్యనారాయణ, పందిరిపల్లి శ్రీనివాస్, పందిరిపల్లి గంగరాజు, సంతోష్‌కుమార్, శ్రవణ్, సతీష్, భాస్కరరావు, సంఘం సభ్యులు పాల్గొని బీసీల ఐక్యత వర్ధిల్లాలి అని ప్రతిజ్ఞ చేశారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి



గోడపత్రికను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: సీపీఐ విశాఖ జిల్లా మహాసభలు పాడేరులో ఈ నెల 9, 10, 11 తేదీలలో పాడేరులో జరుగుతున్నాయని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు వైఎన్ భద్రం కోరారు. గోవిందరావు భవన్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో మహాసభల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా భద్రం మాట్లాడుతూ సీపీఐ నిరంతర శ్రామిక వర్గం ప్రయోజనానికి, కార్మికులు, రైతులు, బడుగు, బలహీన వర్గాలు, ముస్లిం, క్రిస్టియన్ల మైనార్టీ ప్రజల కోసం పోరాడుతుందని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ నెల 9వ తేదీన పాడేరులో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతాయని, మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి ఏజే స్టాలిన్ తదితర రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. 10, 11 తేదీలలో ప్రతినిధుల సభ జరుగుతుందని, గత మూడు సంవత్సరాలలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు, పోరాటాలపై సమీక్షించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. సభలో జిల్లా నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాకాశి వెంకటేశ్వర్లు, కోరిబిల్లి శంకరరావు, శ్రీరామదాసు అబ్బులు, కోనలక్ష్మణ, చిన్ని సూర్యనారాయణ, ఆదారి అప్పారావు, ముత్యర్తి సూరిబాబు, ఎస్. అప్పలరాజు, ఆదినారాయణ పాల్గొన్నారు.

బీసీ కులాలకు సబ్సిడీ రుణాలు

టీడీపీ రూరల్‌జిల్లా ప్రధానకార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు



మాట్లాడుతున్న బుద్ద నాగజగదీశ్వరరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణ పరిధిలో గల బీసీ కులాలకు చెందిన చిరు వ్యాపారస్తులకు ఇచ్చే సబ్సిడీ రుణాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రూరల్ జిల్లా ప్రధానకార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు కోరారు. స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో మంగళవారం దాసరి, జంగమ, యాత కులాలకు చెందిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వరరావు మాట్లాడుతూ ఒక్కొక్కరికి 30వేల రూపాయలు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించడం జరుగుతుందన్నారు. వీటిలో మూడువేల రూపాయలు మాత్రమే లబ్దిదారుడు చెల్లించాల్సి ఉంటుందని మిగతా 27వేల రూపాయలు సబ్సిడీ కింద ప్రతి ఒక్కరికి వస్తుందన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ రుణం పొందే అవకాశముందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మంగళవారం 110 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా వారిలో 90 మందికి రుణాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ షేక్ సుభాని, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, టీపీఆర్‌వో రజనికుమారి పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో జిల్లాస్థాయి పాటల పోటీలు

ఉత్సవ కమిటీ చైర్మన్ తమ్మన రఘుబాబు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కన్యకాపరమేశ్వరిదేవస్థానం ప్రతినిధులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 13న జిల్లాస్థాయి సినీ భక్తి పాటల పోటీలను శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆలయ ఆవరణలో సాయంత్రం ఐదు గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తమ్మన రఘుబాబు, అధ్యక్షుడు తాటికొండ వెంకటరమణమూర్తి, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు తెలిపారు. మంగళవారం ఉదయం ఆలయ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ ఈ నెల 11న సీనియర్స్, జూనియర్స్ రెండు గ్రూపులుగా విభజించి ఎంపిక చేయబడునని అన్నారు. ఎంపికైన గాయనీ గాయకులు 13వ తేదీన శివరాత్రి పురస్కరించుకొని ఏర్పాటు చేసే పాటల పోటీకి అర్హులన్నారు. 15 సంవత్సరాల లోపు వారు జూనియర్స్‌గాను, 16 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల వారిని సీనియర్లుగా పరిగణించబడునన్నారు. పోటీలకు హాజరయ్యేవారు వయసు ధ్రువీకరణ పత్రాలకు తమ వెంట తీసుకురావాలన్నారు. పోటీల్లో పాల్గొనే వారు 50 రూపాయలు చెల్లించాలన్నారు. పోటీల్లో పాల్గొనదలిచేవారు 08924-223569 లేదా 9290030305 నంబర్లల్లో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా 3116, 2116, 1116 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోరుకొండ బుచ్చిరాజు, కుంచం నూకయ్యశెట్టి, కొత్తూరు లక్ష్మాజీ పాల్గొన్నారు.

కరాటేలో భాష్యం విద్యార్థి ప్రతిభ



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక ఎన్ఏడీ బ్రాంచ్ కరాటేలో భాష్యం విద్యార్థి ప్రతిభ కనబరిచారు. సిటోరియా సిక్కోకాయి కరాటే దు ఇండియా, యునైటెడ్ షోటోకాన్ కరాటే దు ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 4 తేదీ వరకు జరిగిన స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం (పోర్ట్ స్టేడియం)లో నిర్వహించిన ఆల్ స్టైల్స్ ఇన్విటేషన్ 2 వ ఇంటర్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ నందు భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి 6 వ తరగతి చదువుతున్న పి కృష్ణవంశీ ఇండి విజువల్ సబ్ జూనియర్ విభాగం నందు కరాటేలో గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికేట్ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కె మణికంఠారెడ్డి విద్యార్థిని అభినందిస్తూ విద్యార్థులు విద్యతో పాటు తమ అభిరుచి మేరకు ఇతర కళలయందు అభ్యాసం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు కరాటేలో ప్రతిభ కన బరచిన విద్యార్థిని అభినందించారు.

సామాజిక భవనానికి శంకుస్థాపన



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: ఆదర్శవంతంగా పశ్చిమ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని అందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. 68వ వార్డు గోపాలపట్నం అజంతపార్కు ప్రాంతంలో 10లక్షలతో నిర్మితమైన సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ వార్డులో ప్రజలకవసరమైన పనులన్నీ త్వరితగతిన పూర్తిచేస్తున్నామని 30 పడకల ఆసుపత్రిని ప్రసూతి వైద్య కేంద్రంగా ఏర్పాటు చేయడం వలన 14 గ్రామాల గర్భిణీలు ఇక్కడ పురుడు పోసు కుంటున్నారన్నారు. ఆసుపత్రిని అందరూ అభివృ ద్ధిలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని రామపురంలోని సత్యసాయి మందిరంలో సోమవారం దుప్పట్లు, తువ్వాళ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. నోబుల్ ఛారిటీస్ వ్యవస్థాపకుడు శరగడం నూకరాజు, జయలక్ష్మి దంపతులు వీటిని వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ మందిర నిర్వాహకులు బీవీపీ మహేశ్వరి చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. వయో వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాంగ్రేగుల అప్పారావు, వి.వి. రమణ, వై. అప్పారావు, లక్ష్మి పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
బుధవారం 7-2-2018

ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంచాలకునిగా శాస్త్రి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, విశాఖ జిల్లా కార్యనిర్వాహక సంచాలకులుగా వీ ఎస్ఎస్.శాస్త్రి పదవీ బాధ్య తలు స్వీకరిం చారు. ఐ అండ్ పీఆర్.డీడీ బాధ్య నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మైనారిటీలకు తగు న్యాయం చేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు.

క్రికెట్ విజేతలకు ఎమ్మెల్యే బహుమతుల అందజేత



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వాసు పల్లి రాజు, మారుపిల్లి నవీన్ పేరుమీద మూలపాలెం యూత్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచినా వారికి వెలగపూడి రామకృష్ణ బా బు చేతుల మీదుగా బహుమతులు అందించటం జరిగింది. ఈ కార్యక్ర మంలో చోడే వెంకట పట్టాభిరామ్, పోతనరెడ్డి, మల్ల అప్పలరాజు, బోర ధనా ఒడ్డి, బుగత సత్యనారాయణ, కాళ్ళ శంకర్ వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీకొని డ్రైవర్ మృతి

టెక్కలి న్యూస్‌లీడర్: స్థానిక టెక్కలి జాతీయ రహదారిపై కంటైనర్ లారీలు ఎదురెదురుగా ఢీ కొనటంతో తమిళ నాడు కు చెందిన డ్రైవర్ రామచంద్రన్(35) మృతిచెందగా మరొకడ్డరు తీవ్రమైన గాయాలతో బయటపడ్డారు. పోలుసులు తెలిపిన వివరాలు ప్రకారం జార్ఖండ్ నుంచి తమిళనాడు వైపు వెళుతున్న లారీ విశాఖపట్నం నుంచి పలాస వెళుతున్న కంటైనర్ ఢీ కొన్నాయి.రోడ్డు మరమ్మతు పనులు జరుగుతుండంతో నిర్వహణ సిబ్బంది డైవర్షన్ ఇచ్చి ఒకే మార్గంలో వాహనాలు రాకపోకలకు ఏర్పాటుచేసిన కారణంగా జరిగినట్టు స్థానికులు చెబుతున్నారు. ఎస్ఐ సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



లారీలో గాయపడిన వారిని బయటకు తీస్తున్న స్థానికులు

8న రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

ద్రోణంరాజు శ్రీనివాసరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బంద్‌ను విజయవంతం చేయాలని అని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ 8న రాష్ట్ర బంద్‌కు వామపక్షాల పిలుపునిచ్చిన నేపథ్యంలో పీసీసీ ఆదేశాల మేరకు నగరంలో బంద్‌ను విజయవంతం చేయదానికి సోమవారం ఉదయం నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర అధ్యక్షులు బెహరా భాస్కరరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ద్రోణంరాజు మాట్లాడుతూ ఏటువంటి కేటాయింపులు జరపకుండా కేంద్రం ఏకపక్షంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరానికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎన్నికలకు ముందు ఈ అంశాలన్నింటిని కూడా పూర్తి చేసి రాష్ట్రానికి న్యాయం చేస్తామని ప్రగల్భాలు పలికి నేడు రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది బీజేపీ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేదాడ రమణికు మారి, వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, లీగల్ సెల్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాస రావు, కాంగ్రెస్ నాయకులు ఎం సత్యనారాయ ణరాజు, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్, పీసీసీ మత్స్యకార చైర్మన్ కంటుమచ్చు తాతారావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంపర సత్తిబాబు, గుడివాడ అమర్‌నాథ్, గడశాల అప్పారావు, జగ్గుపల్లి అప్పలరాజు, కొప్పల వెంకటరావు, ముప్పిడి గౌరీప్రసాద్, కె మనోహర్‌నాయుడు, కర్రిరామారెడ్డి, పాకా సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ద్రోణంరాజు శ్రీనివాసరావు

బీఎల్ఓలు కొత్త ఓటర్లను చేర్చాలి



ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దక్షిణ నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి(ఇ ఆర్ ఓ),అడిషనల్ కమిష నర్(ప్రాజెక్ట్స్) సకలారెడ్డి, ఎన్నికల రిజిస్ట్రేషన్ అడిషనల్ అధికారి, జోన్-3 కమిషనర్ సోమన్నారా యణ,డిప్యూటీ తహశీల్దార్ డి.ఎస్.ఎన్ .జ్యోతి పరిశీలించారు. 20 వ వార్డు ద్వారకా బిల్డింగ్,28 వ వార్డు ఎం.జి.ఎం.స్కూల్, 28 ఎంవీడీఎం స్కూల్, 27 ప్రేమ హై స్కూల్‌తో పాటు పలు ఓటరు నమోదు కేంద్రాలను పరిశీ లించారు. పోలింగ్ స్టేషనరీని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి(ఇ అర్ ఓ),అడిషనల్ కమి షనర్ (ప్రాజెక్ట్స్) సకలా రెడ్డి మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించుకోవచ్చని తెలిపారు. నియోజక వర్గంలో మొత్తం 236 పోలింగ్ కేంద్రాలలో బి.ఎల్.ఓలు ద్వారా కొత్త ఓటర్లను చేర్చడం, పేరు, చిరునామా లు సవరించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నెల 11న ఇందుకు సంబం ధించి స్పెషల్ క్యాంపెన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆ రోజున కూడా ఓటరు నమోదు కేంద్రాలకు ప్రజలు రా వచ్చని తెలిపారు. ఈ నెల 14లోపు ఎప్పుడైనా తమ దర ఖాస్తులను బీఎల్ఓ లకు అందించాలని కోరారు. ఆన్‌లైన్ కూడా అప్లై చేసు కోవచ్చని వెల్లడించారు.

ఫార్మాజెల్ కంపెనీలో మైక్యూర్ ఉచిత వైద్యసేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న మైక్యూర్ వైద్యబృందం

గాజువాక, న్యూస్‌లీడర్: పరవాడలో ఉన్న ఫార్మాజెల్ కంపెనీలో మైక్యూర్ హాస్పిటల్ ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. మైక్యూర్ హాస్పిటల్ ఫార్మాజెల్ కంపెనీలోసౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పంద న లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈశిభిరాన్ని ఫార్మాజెల్ కంపెనీ ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ హెడ్ హరీష్ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో 120 మందికి ఎలెక్ట్రోకార్డియోగ్రాం (ఈసిజి), బి.ఎం.ఐ,షుగర్, బీపీ,పొడువు, బరువు పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఎస్.సురేష్ బాబు, శ్రీనివాసరావు, కొండబాబు, రమణ, మనో హర్, ఫార్మాజెల్ కంపెనీ సభ్యులు పాల్గొన్నారు. ఉచిత వైద్యసేవలు అం దించిన మైక్యూర్ వైద్య బృందానికి ఫార్మాజెల్ కంపెనీ సభ్యులను అభి నందించారు

వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా అప్పయ్య ఎన్నిక

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : శ్రీకాకు ళం జిల్లా వినియోగదారుల సం ఘం అధ్యక్షునిగా కోటబొమ్మాళికి చెందిన బొంతల అప్పయ్య రెండో సారి ఎన్నిక కావటం పట్ల మం డల వినియోగదారుల సంఘం ప్రతినిధు లు కె.శివ ప్రసాద్, ఆర్.లక్ష్మణరెడ్డి, ఎస్‌పీఎస్ రాజులు హర్షం వ్య క్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రతినిధులు మోహనరావు, ఎం. సత్యన్నారాయణ, గడ్డెయ్యలు అప్పయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



పట్టు రైతుల అవగాహన యాత్రను ప్రారంభించిన కలెక్టర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జిల్లాలో పట్టు పరిశ్రమకు ఎక్కువ ప్రోత్సాహం అవసరం అని, జిల్లా రైతులు ఇతర ప్రాంతాలను సందర్శించి అక్కడ పట్టు పరిశ్రమ దిగుబడుల పై మెలుకవలు తెలుసుకొని జిల్లాలోని మిగతా పట్టు రైతులకు తెలియజేసిన యెడల పట్టు పరిశ్రమ సాగులో విజయాలు సాధించవచ్చని జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్ అన్నారు. నేడు జిల్లా కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలో విశాఖపట్నం జిల్లా పట్టు రైతుల అవగాహన యాత్ర బస్సును జిల్లా కలెక్టరు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ లో పట్టు పరిశ్రమకు మంచి మార్కెట్ ఉందని అన్నారు. విశాఖ ఏజెన్సీలోని 9 మండలాలు, మైదాన ప్రాంతంలోని 17 మండలాలు, మొత్తం 26 మండలాలలో 530 ఎకరా లలో మల్బరీ మొక్కలను పెంచి పట్టు పరిశ్రమను నడుపు తున్నారని, పట్టు పరిశ్రమ సాగులో 224 మంది రైతులు జీవనోపాధి సాగిస్తున్నారన్నారు. పట్టు పరిశ్రమను మరింత వెలుగులోకి తీసుకు రావల్సిన అవశ్యకత ఉం దని, అందుకు పట్టు పరిశ్రమ అధికారులు కృషి చేయాలన్నారుజిల్లాలో ఎంపిక చేయబడిన 25మంది రైతులు తూర్పు గోదావరి , పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో పట్టు పరిశ్రమలో ప్రగతి సాధించిన గ్రామా లను నేటి నుండి 9వతేది వరకు 5 రోజుల పాటు సం దర్శిస్తారు. ఆత్మ(టీఆ)వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ అవగాహన యాత్రను పట్టు పరిశ్రమ శాఖ అధికార్లు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు అధికారి అప్పల స్వామి, పట్టు పరిశ్రమ జాయింట్ డైరెక్టరు పరమేశ్వరి, ఇతర అధికార్లు పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సుయాత్ర ప్రారంభిస్తున్న కలెక్టర్

23న ప్రపంచ ఇంద్రజాల దినోత్సవం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఇండియన్ మ్యాజిక్ అకా డెమీ ఆధ్వర్యాన 'ప్రపంచ ఇంద్రజాల దినోత్సవం' ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు ద్వార కానగర్‌లో ఉన్న విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహిం చనున్నట్టు ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఉప కులపతి ఆచార్య గొల్లపల్లి నాగేశ్వర రావు వెల్లడించారు. మెర్లిన్ అవార్డు గ్రహీత' బీఎస్ రెడ్డి ఆధ్వర్యాన ఇండియన్ మ్యాజిక్ అకాడెమీ తృతీయ వార్షికోత్సవం, ప్రపంచ ఇం ద్రజాల దినోత్సవం జమిలిగా నిర్వహించే కార్యక్రమ గోడ పత్రిక, ప్రచార సామాగ్రి ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య జి. నాగేశ్వర రావు లాంఛనంగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహే ంద్రజాల విద్యను ప్రదర్శించడంలో తనదైన సృజనాత్మక శైలితో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బీఎస్ రెడ్డి విశాఖవాసి కావడం ముదావహమన్నారు. ఇండియాన్ మ్యాజిక్ అకా డెమీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ ఇంద్రజాలికులు బీఎస్ రెడ్డి మాట్లాడుతూ 'ప్రపంచ ఇంద్రజాల దినోత్స వం' సందర్భంగా ఏర్పాటు చేసే ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన ప్రముఖ మెజీషియన్లు అన్వర్ బాషా, అమర్నాథ్, సుదర్శన్, రవి తేజ, విజయ్ కుమార్ తదిత రులు విభిన్న అంశాలలో తమ విద్వత్తు ప్రదర్శించనున్నట్టు చెప్పారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : యుద్ధ ప్రాతిపదికన సమస్యలన్నీ పరిష్కరి స్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. డయల్ యువ ర్ ఎమ్మెల్యేకు 44వినతులు అందాయి. వాటిని పరిశీలించిన ఆయన మాట్లాడు తూ నిరుద్యోగ భృతి అందించదానికి ప్రభుత్వం రూ. 800 కోట్లు కేటాయిం చిందని త్వరలోనే గైడ్‌లైన్సులు వస్తా యన్నారు. కొబ్బరి తోట, ఎస్వీఎస్ నగర్‌లో ప్రమాదకరం విద్యుత్ స్తంభం సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నాగమని, ఏఈలు వాసుపల్లి సత్యనారాయణ, శిరీష, వెంకట లక్ష్మి, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిండంలో బాగంగా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడలో గల తనక్యాంపు కార్యాలయంలో ప్రజల నుం డి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ తెలుగుదేశం పాలనలో అన్ని వర్గాల సమ స్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు. ము ఖ్యంగా శతశాతం మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



నిమ్మాడలో వినతులు స్వీకరిస్తున్న మంత్రి

టీడీపీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తెసుకెళ్లి వైఎస్సార్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలు ప్రజల హృదయాల్లోకి చేర్చటం ద్వారా పార్టీని బలోపేతం చేద్దామని మండల వైఎస్సా ర్ సీపీ కన్వీనర్ ఎస్. హేమసుందరరాజు అన్నా రు. స్థా నిక వైకాపా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ది వంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయాయని, ప్రస్తుతం తెలుగుదేశం పాలనలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రజలకు తెలియచేయటం ద్వారా వైకాపా ఇంటింటా బలపడేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలు నిచ్చారు. ఈ సమావేశంలో అ పార్టీ మండల అధికార ప్రతినిధి కాళ్ళ సంజీవరావు, పార్టీనాయకులు, అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, కవిటి రామరాజు, హనుమంతు గోవిందరావు, దుబ్బ వెంకటరావు, బోయిన నాగేశ్వరావు, షేక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లక్ష్యం నేరవేర్చేందుకు కృషి చేయాలి

ఎంపీపీ తర్ర రామక్రిష్ణ



మరుగుదొడ్లు పై సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీపీ, తదితరులు

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : ప్రభు త్వం నిర్దేశించిన వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మాణ లక్ష్యం నేరవేరే వరకు కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు తర్ర రామకృష్ణ అన్నారు. స్థానిక మండలపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ ఎం. రేణుక అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కోట బొ మ్మాళి మండలం మరుగుదొడ్లు నిర్మాణంలో వెనుకంజలో ఉందని, ఈ పరిస్థితి నుంచి అధిగ మించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వాన శివబ్రహ్మానందం, వ్యవసా యాధికారి ఎన్. శ్రీనివాసరావు, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎం. రాంకుమార్, ఐసీడీఎస్ పీఓ అనురాధ, హౌసింగ్ ఏఈ ఎం. మాధవరావు, వైద్యశాఖ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

మరుగుదొడ్లు లక్ష్యం డీలర్లుకు పట్టదా

చౌక డీలర్లుకు ఈ వ్యక్తిగత మరుగుదొడ్లులో భాద్యత కల్పించకపోవటం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో వంట పనిచేసే ఆయాలకు సైతం మరుగుదొడ్లు నిర్మాణ భాద్యత కట్టబెట్టిన అధికారులు డీలర్లు పట్ల మినహాయింపు ఇవ్వటం తగదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామగ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని, ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అత్యవసరశాఖలైన పశు, వైద్య విభాగాలకు చెందిన అధికారులు ఎంతో చొరవ చూపిస్తున్న ప్పటికీ రాజకీయ ప్రాబల్యం ఉండి, నిత్యం ప్రజలతో సంబంధాలు ఉన్న డీలర్లుకు ఖచ్చితంగా మరుగుదొడ్లు భాద్యత కట్టబెడితే మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నారు.

ఫిర్యాదులు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు : ఎస్పీ పాలరాజు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

విజయనగరం,న్యూస్‌లీడర్ : జిల్లాపోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (స్పంధ) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు నేరుగా పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యా దుదారుల నుండి 20 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఫిర్యాదు దారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిని పరి ష్కరించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధి కారులను ఆయన ఆదేశించారు.

యువత విజ్ఞాన పర్యటనను సద్వినియోగించుకోవాలి

జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి



సమావేశంలో మాట్లాడుతున్న శోభ స్వాతీ రాణి

విజయనగరం, న్యూస్‌లీడర్ : విజ్ఞాన పర్యటనను యువత సద్వినియోగించు కోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతీరాణి కోరారు. సోమవారం సెట్విజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రాం కింద అనంతపురం, కడప జిల్లాల పర్యట నకు జిల్లాపరిషత్ కార్యాలయం నుంచి ఆర్టీసి బస్సులో యువకులు బయలుదే రారు. ఈ కార్యక్రమాన్ని జెండావూపి శోభ ప్రారంభిం చా రు. అంతకుముందు జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పర్యటన ఈ నెల 6 నుంచి 8వరకు ఉంటుందన్నారు. ఈ రెండు జిల్లాల్లో ప్రజల యొక్క జీవనవిధానం, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంస్కృతి, సాంప్రదాయాలు తెలు సుకునేందుకు ప్రభుత్వం విజ్ఞాన పర్యటనలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. సంయుక్త కలెక్టర్-2 నాగే శ్వర రావు మాట్లాడుతూ యువజన సర్వీసులశాఖ ప్రత్యే క కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. ఇదే సందర్భంలో అనంతపురం, కడప జిల్లాల యువత విజయనగరం జిల్లాలో పర్యటిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సెట్విజ్ సిఇఓ ఎం. సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో పవర్ కంభట్ విద్యార్థులు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఇటీవల పోర్టు ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో పవర్ కంభట్ విద్యా ర్థులు పాల్గొని విజయం సాదించడంపై గ్రాండ్ మాస్టర్ ఎస్.శివ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మద్దిలపాలెం కృష్ణాకళాశాలలో పవర్‌కంభట్ పేరుతో కరాటే శిక్షణాలయం నిర్వహిస్తూ కరాటే ఔత్సాహికులను ప్రోత్సహి స్తున్నమని ఒక ప్రకటనలో తెలిపారు. ఈసవస్థకు చెందిన 16మంది విద్యార్థులు 29 ఈవెం ట్లలో పాల్గొని 17 పతకాలు సాదించారన్నారు. అయిదు గో ల్డ్, ఆరు సిల్వర్ మెడల్స్ ,ఆరు బ్రాన్జు మెడల్స్‌ను సంపం గి యశ్వంత్, పూసపాటి మౌనిక, ప్రదీప్, తులసీసాయిరాం, మేఘ న, పల్లా.రాజశేఖర్, గోగుల హర్షిత్ గుప్తా, ఎం. హర్షిత, సిహెచ్ భార్గవి, ఎస్. యాసిర్, డివిఎల్.ప్రసాద్, అంజనీశ్రీ, సోమనాథ్‌రెడ్డి, వి.హ్రిషిత, వి.స్మృతి, కె.కౌషి క్ లు గెలుపొందారన్నారు. శిక్షకుడు టి.శ్రీనివాసరావు కృషి, శిక్షణ, ప్రోత్సాహం వలనే విద్యార్థులు విజయం సాదిం చార న్నారు. కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియాకి 'బి' గ్రేడ్ న్యాయ నిర్ణేతగా పవర్‌కంభట్ గ్రాండ్ మాస్టర్ ఎంపికయ్యారు.

అంతర్జాతీయ కరాటే పోటీలలో ఎస్ఎఫ్ఎస్ విదార్థి ప్రతిభ

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఇటీవల నగరంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో 10సంవత్సరాల వయసు విభాగంలో పాల్గొ ని బ్రాన్జుమెడల్ సాదిం చిన సీబీఎస్ఈ సిల బస్‌లో 5వతరగతి చదువుతున్న విద్యార్థి గోగుల. హర్షిత్‌గుప్తాని స్కూల్ ఫాదర్లు ఇన్నా రెడ్డి, విజయకుమార్‌లు అభినందించారు. మరిన్ని పథకాలు సాదించి పాఠశాల ప్రతిష్ట ను పెంచాలని సూచించారు. హర్షిత్ మొద టి రౌండ్ లో మహారాష్ట్ర విద్యార్థితో తలపడి అత్యదిక పాయింట్లు సాదించి, రెండవ రౌండులో భూటాన్ విద్యార్థితో తలపడి ఓటమి చెందాడు.



మార్కెట్ తరలింపుపై మీమాంస

బొబ్బిలి, రామభద్రపురం, న్యూస్‌లీడర్ : మన సొంత పని అయితే ఒకటికి రెండు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకుం టాం. శాశ్వత నిర్మాణం చేపట్టాలన్నా, ఏ వస్తువు కొనాలన్నా అన్నీ ఆలోచించే ముందుకు వెళ్తాం. ప్రభుత్వ నిధులతో చేసే పనిలో ఇలాంటి స్పష్టత కనిపించదు. అధికారుల అనాలోచిత నిర్ణయాలు, ఇతర కారణాలు ఇందుకు తోడుకావ డంతో ఆశయం పక్కదారి పడుతుంటుంది.ఇప్పుడు రామభద్రపురం కూరగాయల మార్కెట్ తరలింపు విషయంలో ఇదే సమస్య ఉత్పన్నమైంది. మార్కెట్‌ను తరలించాలన్న ఉద్దేశం తో సుమారు రూ.1.20 కోట్లతో వసతులు కల్పించారు. పక్కా భవనాలు నిర్మించారు.అక్కడకు తరలింపును కొంతమంది అడ్డుకోవడంతో ఇప్పుడు చర్చనీయాశంగా మారింది. మార్కెట్ తరలిస్తే జీతాలు చెల్లించడం కష్టసాధ్యంగా మారుతుంది. అందుకే తెరవెనుక పంచాయతీ అధికారులు అడ్డుతగులు తున్న ట్లు తెలుస్తోంది. తరలింపును తొలినుంచి వీరే అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. కొత్తగా నిర్మించిన యార్డులోకి తరలిస్తే అక్కడ ఆదాయం వ్యవసాయ మార్కెట్‌కు తరలిపోతుంది. పైగా ఆయా అధికారులు కూడా రైతుల నుంచి ఎలాంటి సెస్ మొత్తాలు వసూలు చేయమని భరోసా ఇస్తున్నారు. అయినా రైతులు వినిపించుకోవడం లేదు. మార్కెటింగు శాఖ, పంచాయతీ అధికారుల మధ్య ఇప్పుడు పొసగని పరిస్థితులు ఉన్నాయి. ఉన్నతాధికారులే ఇక్కడ పరిస్థితులను చక్కదిద్దితే తప్ప తరలింపు సాధ్యపడదు. సమన్వయంతోనే పరిష్కారించాల్సివుంది



- అధికారులు మంచి ఉద్దేశంతో నిర్మించారు. ఆర్టీసీ కాంప్లెక్సు దగ్గరలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఊరికి దూరంగా నిర్మిం చినందున ఇటు కొనుగోలుదారులు, అటు వినియోగదారులు ఇబ్బందులు పడతారు. దీంతో అందరికీ సమస్యే. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

కె.గోవింద, వినియోగదారుడు, రామభద్రపురం

- రైతులు, కొనుగోలుదారులకు ఇబ్బంది లేకుండా కొత్తగా నిర్మించిన మార్కెట్‌లో అన్నిరకాల సదుపాయాలు కల్పించాం. ప్రధాన రహదారికి అనుసరించి నిర్మించాం. ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. మరి ఎందుకు రైతులు అభ్యంతరం తెలుపుతున్నారో మాకే అర్థం కావ డంలేదు. ఈవిషయమై పై అధికారులతో కూడా మాట్లాడతాం.

-శ్రీనివాసరావు,సహాయకసంచాలకులు, మార్కెటింగుశాఖ

- రామభద్రపురం కూరగాయల మార్కెట్ నుంచి పంచాయతీకి ఆదాయం వస్తోంది. ఉద్యోగుల జీతాలు దీని నుంచే ఇస్తున్నాం. ఆదాయ వనరులు పోతే నిర్వహణ భారంగా మారుతుంది. అందుకే తరలించవద్దని అంటున్నాం. రైతులు కూడా ఇబ్బందులు పడతారు. దూరంగా మార్కెట్ ఉంటే కొనుగోలుదారులు రారు. అందరికీ ఇబ్బందే.

- హెచ్‌వి ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి

3,400 మందికి బలవంత పెళ్లిళ్ళు

పాట్నా, బిహార్ :


బలవంతపు పెళ్లిళ్లు బిహార్ రాష్ట్రంలో తారాస్థాయికి చేరాయి. అబ్బాయిని అపహరించి, తలకు గన్ను గురిపెట్టి బలవంతంగా ఇష్టం లేని అమ్మాయి మెడలో తాళి కట్టించిన 3,400 సంఘటనలు 2017లో జరిగాయి. వరుడికి ఇష్టం ఉన్నా లేకున్నా ఇలా బలవంతంగా వివాహం జరిపే పద్ధతిని బిహార్‌లో 'పకడ్వా వివాహ్' అని పిలుస్తారు. వినడానికి ఈ పద్ధతి ఆశ్చర్యంగా అనిపించినా.. బలవంతపు పెళ్లి సందర్భంగా నాకు ఈ పెళ్లి వద్దూ అంటూ అబ్బాయిలు కిందపడి ఏడ్చేసిన సందర్భాలు కోకొల్లలు. తలకు తుపాకీ గురిపెట్టి, లేదా కుటుంబ సభ్యులకు హాని తలపెడతామని బెదిరించి 3,400 యువకులకు 2017లో పెళ్లి తంతు జరిపించినట్లు బిహార్ పోలీసులు తెలిపారు.

వచ్చే పెళ్లిళ్ల సీజన్‌లో 'పకడ్వా వివాహ్'లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లాల ఎస్పీలకు సూచించాం' అని పోలీసు శాఖ ఉన్నతాధికారులు చెప్పారు. బిహార్ రాష్ట్రంలో రోజుకు సగటున తొమ్మిది బలవంతపు వివాహాలు జరుగుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2015 లెక్కల ప్రకారం 18 ఏళ్లకుపైగా వయసున్న అబ్బాయిలను అపహరించడంలో దేశంలోనే బిహార్ మొదటి స్థానంలో ఉంది.

పకడ్వా వివాహ్ బిహార్‌లో ఓ సామాజిక సమస్య అని, వరకట్నం ఇబ్బందుల వల్ల పెళ్లికుమార్తె తరఫు వారు ఈ పద్ధతిని పాటిస్తున్నారని సామాజిక వేత్త మహేంద్ర యాదవ్ చెప్పారు.



పార్లమెంటులో జరిగిన అన్యాయాన్ని
అక్కడే తేల్చుకుందాం
ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి:

గతంలో తన ఢిల్లీ పర్యట నలో ప్రధాని వద్ద ప్రస్తావించిన సమస్యలతో పాటు బడ్జెట్లో ఏపీకి కేటాయింపులు లేకపోవటంపై ప్రధానికి వివరించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని తమకు సమయం కేటాయించారని రాష్ట తెలుగుదేశం ఎంపీ లు ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీలంతా ప్రధాని వద్దకు వెళ్లకుండా ఐదుగురు సభ్యుల బృందం మాత్రమే వెళ్లి కలవాలని..., మిగిలిన వాళ్లు పార్లమెంట్లో నిరసన తెలపాలని సీఎం సూచించారు. చేస్తాం, చూస్తామంటే ప్రజలకు సంతృప్తి కలగదని... ఆ స్థాయి దాటిపోయిందని సీఎం అభిప్రాయపడ్డారు. హామీలు కాదు కావాల్సింది, చేతలు, స్పష్టమైన కార్యాచరణ కావాలన్న చంద్రబాబు సభ్యులందరూ సభకు హాజరై నిరసనల్లో పాల్గొనాలని ఆదేశించారు.

ఈరోజు ఉదయం పార్టీ ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు... ప్రజల అసంతృప్తిని తెలియజేసే అన్ని మార్గాలు అనుసరించి, రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని హితబోధ చేశారు. మిత్రపక్ష ధర్మంగా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామన్నారు. పార్లమెంటు సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందన్న ముఖ్య మంత్రి.... ఎక్కడ అన్యాయం చేశారో అక్కడే న్యాయం జరగాలని తేల్చిచెప్పారు. పార్లమెంటు సాక్షిగా ఏపీకి జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. అప్పుడున్న పార్టీలే ఇప్పుడూ పార్లమెంటులో ఉన్నాయని..., ఏపికి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఆ పార్టీలన్నింటిపైనా ఉందన్నారు. ఇందుకు పార్లమెంట్లో నిరసనగళం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేసారు. మూడున్నరేళ్లలో ఏపీకి చేసింది కొంతేనని... చేయాల్సింది చాలా ఉందన్న చంద్రబాబు... ప్రజలు సంతృప్తి చెందేలా చూడాల్సింది కేంద్రమేనన్నారు. ప్రజల ఆకాంక్షలను పార్లమెంటులో ప్రతిబింబిస్తూ.... రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలే మనకు ముఖ్యమని, వారి ఆకాంక్షలు నెరవేర్చడమే ముందున్న కర్తవ్యంగా దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాలని సూచించిన ఆయన... హుందాగా లేనివారి వ్యాఖ్యలపై ప్రజలే స్పందిస్తారని పేర్కొన్నారు.

సీఎం సొంత నియోజకవర్గంలోనే రేప్‌లు



- బాధిత కుటుంబాన్ని పరామర్శించే తీరికలేని వ్యక్తి మాణిక్ సర్కార్
- చండీగఢ్‌లో ర్యాలీకి వెళ్లే టైం మాత్రం ఉంటుంది: స్మృతి ఇరానీ

అగర్తలా:

త్వరలో జరగనున్న త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా బీజేపీ జోరుగా ప్రచారం కొనసాగిస్తోంది. సీఎం మాణిక్ సర్కార్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ విమర్శనాస్త్రాలు సంధించారు. సాక్షాత్తూ సీఎం సొంత నియోజకవర్గంలో ఓ యువతిపై అత్యాచారం జరిగితే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించే తీరికలేని వ్యక్తి మాణిక్ సర్కార్ అంటూ స్మృతి మండిపడ్డారు. ధండీపూర్ నియోజకవర్గం రంగ్‌రంగ్ టీ ఎస్టేట్ స్కూల్ ఫీల్డ్‌లో బీజేపీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా సీఎం మాణిక్ సర్కార్‌పై స్మృతి ఇరానీ నిప్పులు చెరిగారు. సొంత నియోజకవర్గంలోని ప్రజలకే న్యాయం చేయలేని వ్యక్తి సీఎంగా ఎలా పనికి వస్తారని స్థానికులను ప్రశ్నించారు. మాణిక్ సర్కార్ గెలిచిన నియోజకవర్గంలోనే ఓ యువతిపై అత్యాచారం జరిగితే కనీసం వెళ్లి బాధితులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకోవడానికి తీరిక లేకుండా ఉన్న ముఖ్యమంత్రికి.. చండీగఢ్‌లో జరిగిన ర్యాలీలో పాల్గొని నిరసన తెలిపేందుకు మాత్రం సమయం ఉంటుందని స్మృతి ఇరానీ ఎద్దేవా చేశారు. గత 25 ఏళ్ల వామపక్షాల పాలనలో త్రిపురలో పేదరికం పెరిగిందని, అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో 10 కోట్ల మంది పేదలకు రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కల్పించిందని, అగర్తలా ఎయిర్‌పోర్ట్ ఆధునికీకరణకు సైతం రూ.400 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. త్రిపుర అభివృద్ధి చెందాలంటే బాధితులను సైతం పట్టించుకోని మాణిక్ సర్కార్‌కు ఓటేస్తారా.. అభివృద్ధి కోసం పాటుపడుతున్న బీజేపీకి ఓటేస్తారో ప్రజలే నిర్ణయించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. త్రిపురలో ఫిబ్రవరి 18న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

ఇప్పుడు 'మణికర్ణిక' వంతు..
సినిమాను ఆపాలంటూ బ్రాహ్మణ సంఘాల డిమాండ్

బాలీవుడ్ సినిమాలపై వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. నిన్నమొన్నటి వరకు 'పద్మావత్' సినిమాను నిషేధించాలంటూ రాజ్‌పుత్ కర్ణిసేన దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించగా, ఇప్పుడు బ్రాహ్మణ సంఘాలు రోడ్డుపైకి వచ్చాయి. కంగన రనౌత్ ముఖ్యపాత్రలో నటించిన చారిత్రక నేపథ్యం కలిగిన 'మణికర్ణిక' సినిమాపై ఇప్పుడు వివాదం చెలరేగుతోంది. రాణి ఝాన్సీ లక్ష్మీబాయ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణను వెంటనే ఆపాల్సిందిగా సర్వ బ్రాహ్మణ్ మహాసభ అధ్యక్షుడు సురేశ్ మిశ్రా రాజస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు. చారిత్రక వాస్తవాలు నాశనం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సినిమాలో వివాదాస్పద అంశాలు ఉండవని దర్శకనిర్మాతలు హామీ ఇచ్చాకే సినిమా షూటింగ్‌కు అనుమతి ఇవ్వాలన్నారు. తమ డిమాండ్‌పై ప్రభుత్వం మూడు రోజుల్లోగా స్పందించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సినిమా విషయంలో జోక్యం చేసుకోవాల్సిందిగా రాజస్థాన్ గవర్నర్ కల్యాణ్ సింగ్, హోం మంత్రి గులాబ్ చంద్ కటారియాను కలవనున్నట్లు సురేశ్ మిశ్రా తెలిపారు. ఈస్టిండియా కంపెనీకి చెందిన బ్రిటిష్ అధికారితో లక్ష్మీబాయ్‌కు లవ్ సాంగ్ చిత్రీకరిస్తున్నట్లు తెలిసిందని మిశ్రా పేర్కొన్నారు. జైశ్రీ మిశ్రా రాసిన వివాదాస్పద పుస్తకం 'రాణి' ఆధారంగా ఈ సినిమాను నిర్మిస్తున్నట్లు అనుమానంగా ఉందని పేర్కొన్నారు. 'పద్మావత్'లా దేశవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగకముందే సినిమా దర్శక, నిర్మాతలు, ప్రభుత్వం స్పందించాలని మిశ్రా కోరారు.



అమ్మాయిల అందాల పోటీల్లో ఫైనల్స్‌కు చేరిన అబ్బాయి
ఫైనల్స్ ముందు తాను అబ్బాయినని ప్రకటించిన ఎలీ డయాగ్లెవ్

కజకిస్తాన్ :

2018 మిస్ వర్చ్యువల్ కజకిస్తాన్ అందాల పోటీ ఫైనలిస్ట్ అయిన అరినా (22) అందానికి కజకిస్థాన్ కుర్రాళ్లు ఫిదా అయిపోయారు. అందాల కిరీటం ఆమెదేనని అంతా భావించారు. అయితే, ఇక్కడే ఎవరూ ఊహించని ట్విస్ట్ వచ్చింది. చివరి అంచె పోటీలు మొదలు కావడానికి ముందు తన సోషల్ మీడియా అకౌంట్ లో తాను అమ్మాయిని కాదని, అబ్బాయినని చెబుతూ ఎలీ దయాగ్లెవ్ (అరినా అసలు పేరు) ఒక వీడియో పోస్ట్ చేశాడు. ఆ వీడియోలో తానెందుకు అమ్మాయిల అందాల పోటీల్లో పాల్గొనాల్సి వచ్చిందో తెలిపాడు.

ఎలీ దయాగ్లెవ్ ఒక మోడల్.. ఓ రోజు తన ఫ్రెండ్స్ తో కాఫీ షాపులో కూర్చుని ఉండగా, వారి మధ్య అమ్మాయిల సౌందర్యంపై ఒక చర్చ మొదలైంది. ఒకప్పుడు మహిళలు అంతర్గత సౌందర్యానికి ప్రాధాన్యత ఇచ్చేవారని, దీంతో ఉన్నత వ్యక్తిత్వంతో ఉండేవారని, ఆధునిక మహిళలు బాహ్యసౌందర్యానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, దీంతో వ్యక్తిత్వం కోల్పోయి, ట్రెండ్ ఎటు ఉంటే అటు పోతున్నారని వాదించాడు. ఫ్యాషనబుల్‌గా దుస్తులు ధరించడం, మేకప్ వేసుకుంటే చాలు, తాము అందంగా ఉంటామని అనుకుంటున్నారని పేర్కొన్నాడు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక పద్ధతులతో ఓ మగాడు కూడా అందమైన మహిళగా మారిపోవచ్చని అన్నాడు. అతని వాదనను అతడి స్నేహితులు వ్యతిరేకించారు. అయితే తన వాదన సరైనదేనని నిరూపించాలని నిర్ణయించుకున్నాడు. దీంతో మేకప్ ఆర్టిస్టు సాయం తీసుకున్నాడు. ఎలీ కాస్తా అందమైన అరినాగా మారిపోయాడు.

వర్చ్యువల్ కజకిస్తాన్ అందాల పోటీలో భాగంగా ఆన్ లైన్లో తన ఫొటోలను పెట్టాడు. తన ఫొటోలకు నెటిజన్ల స్పందన అదిరిపోయింది. దీంతో ఈ పోటీల్లో ఫైనలిస్టుగా ఎంపికయ్యాడు. తన మాట నెగ్గింది. ఇక నిజం చెప్పాల్సిన టైమొచ్చిందని భావించిన ఎలీ తాను అమ్మాయిని కాదని, తన పేరు కూడా అరినా కాదని చెబుతూ ఒక వీడియో పోస్టు చేసి, 'కొంత మంది అమ్మాయిలు ఈ మధ్య బాహ్య సౌందర్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. ఆ బాహ్య సౌందర్యాన్ని ఓ మగాడు కూడా సాధించగలడు. వ్యక్తిత్వం, అంతః సౌందర్యం అన్నవి అన్నింటికన్నా ముఖ్యం. నా ఈ పని కొంతమందైనా అమ్మాయిలను ఆ దిశగా ఆలోచించేలా చేస్తుందని భావిస్తున్నాను' అంటూ పేర్కొన్నాడు. దీంతో అంతా షాకయ్యారు. ఇక అతని ఫొటోలు చూసి ప్రేమలో పడిన అబ్బాయిలు మాత్రం విషాదగీతాలు పాడుకుంటున్నారు.



ఖైదీలు లేక 5 సబ్ జైళ్ల మూసివేత



చంచల్‌గూడ:

రాష్ట్రంలో జైళ్లకు వచ్చే ఖైదీల సంఖ్య తగ్గుతుండడంతో ఐదు సబ్‌జైళ్లను మూసివేస్తున్నట్లు డీజీ వీకే సింగ్ తెలిపారు. ఖైదీలు ఒకరిద్దరే ఉండడంతో ఆర్మూర్, బోధన్, నర్సంపేట, పరకాల, మధిరల్లో సబ్ జైళ్లను మూసివేస్తున్నామని పేర్కొన్నారు. ఇదిలాగే కొనసాగితే భవిష్యత్తులో జైళ్ల స్థానంలో పరిశ్రమలు, విద్యా సంస్థలు మాత్రమే ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఖైదీల పరివర్తన కార్యక్రమం జోరుగా సాగుతుండడంతో రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. జైళ్లలో 2014లో ఖైదీల సంఖ్య 6012 ఉంటే 2018 జనవరి 27 నాటికి ఆ సంఖ్య 5,348 చేరిందని పేర్కొన్నారు. యాచక రహిత సమాజం కోసం జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

వరుడి ఎంపికలో వధువుదే తుది నిర్ణయం
అత్యున్నత న్యాయస్థానం స్పష్టీకరణ



న్యూఢిల్లీ:

నచ్చిన వ్యక్తిని వివాహమాడటంతో పాటు ఇష్టమున్న చోట నివసించే స్వేచ్ఛ వయోజన మహిళకు ఉంటుందని సుప్రీం కోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. తమ సోదరి దయవంతిని గుజరాత్ నుంచి అపహరించారని, ప్రస్తుతం ఆమె హరియాణాలో జగదీశ్ అనే వ్యక్తితో బలవంతంగా ఉంటోందని యువతి కుటుంబ సభ్యులు సుప్రీంను ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్‌ల ధర్మాసనం.. దయవంతికి సమన్లు జారీచేసింది. దీంతో సోమవారం విచారణకు హాజరైన దయవంతి.. తాను ఇష్టపూర్వకంగానే జగదీశ్‌తో ఉంటున్నట్లు స్పష్టం చేశారు. దయవంతి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కొట్టేసింది. ఎవరితో, ఎక్కడ ఉండాలో నిర్ణయం తీసుకునే పూర్తి స్వేచ్ఛ ఓ మహిళకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

'సీసీటీవీ'ల ఏర్పాటుపై కేంద్రం నిర్లక్ష్యం..



న్యూఢిల్లీ:

కోర్టులు, ట్రిబ్యునళ్లలో కేసుల విచారణను వీడియో రూపంలో రికార్డు చేసేందుకు సీసీటీవీల్ని ఏర్పాటుచేసే విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుప్రీంకోర్టు విమర్శించింది. ట్రయల్ కోర్టులు, ట్రిబ్యునళ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటుచేసిన సీసీటీవీల పనితీరును సమీక్షించిన తర్వాత మిగతా కోర్టుల్లో వీటిని వినియోగించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపింది. 'ఈ విషయంలో మీరు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు. ట్రయల్ కోర్టులు, ట్రిబ్యునళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీలపై స్థితి నివేదికను మాముందు ఉంచండి' అని జస్టిస్ ఆదర్శ్ గోయల్, జస్టిస్ యు.యు.లలిత్‌ల ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించింది. ఈ కేసు విచారణలో సాయపడేందుకు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాను అమికస్ క్యూరీగా నియమించింది.

వాట్సాప్ కబుర్లు



కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టే ముందు రోజు అమిత్ షా, అరుణ్ జైట్లీ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి, ఇతర ప్రముఖులు ప్రధాన మంత్రి మోదీతో సమావేశమయ్యారు. బడ్జెట్ గురుంచి చర్చ జరిగాక, బడ్జెట్ ప్రతులు పరిశీలించిన మోదీ

"ఈసారి బడ్జెట్ బాగుంది. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నాం. ఇక సవరణలు ఏం లేవు. ఇదే ఫైనల్ చేయండి జైట్లీ గారు" అని అమిత్ షా వైపు చూసి

"మీకు కూడా సమ్మతమే కదా షా జి? " అని అడిగారు.

హా, మనం అనుకున్న బడ్జెట్ ఇదే కదా? కానీ... అని అమిత్ షా నసుగుతుంటే, చెప్పండి ఏదైనా సమస్య ఉంటే అడిగారు మోదీ.

పక్కనే ఉన్న ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కల్పించుకుని, "సార్, అంతా బాగుంది కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మనం ఏం కేటాయించలేదు. పోలవరం, రాజధాని, ప్రత్యేక హోదా,రైల్వేజోన్...... ఇలా దేని మీదా బడ్జెట్ కేటాయింపులు లేవు. దీనిమీద వ్యతిరేకత వస్తుందేమో అని "..... అని జైట్లీ వైపు చూడగా

నాదేముంది అంతా మీ దయ అన్నట్లు మోదీ వైపు చూసాడు జైట్లీ.

మోదీ చిద్విలాసంగా నవ్వి" మనం ఆంధ్రాకి బడ్జెట్ కేటాయించడం ఏంటి? మనమే ఆంధ్రాని అప్పు అడగాలనుకుంటున్నాం " అని తన పీఏ వైపు చూసి

"అవి తీసుకురా" అన్నాడు. పీఏ లోపలికెళ్లగా , మిగతా అందరూ క్వశ్చన్ మార్క్ మొహాలతో చూస్తున్నారు. కొన్ని క్షణాల్లో పీఏ ఒక పెద్ద పేపర్ల కట్ట తెచ్చి టీపాయ్ మీద పెట్టాడు. అందరూ వాటి వైపు చూడగా అవి 'రెండు ప్రముఖ పత్రికా" పేపర్లు.

"తీసి చదువు" అన్నారు మోదీ. పీఏ ఒక్కో పేపర్ తీసి చదవసాగాడు.

వైజాగ్ సదస్సులో పది లక్షల కోట్ల పెట్టుబడులు .

త్వరలో ఐదు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టనున్న చైనా.

సోమాలియా దేశం నుండి పెట్టుబడుల వరద, సుమారు ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడుల అంచనా.

దవోస్ నుండి ఇరవై లక్షల కోట్ల పెట్టుబడులు తేనున్న చంద్రబాబు.

అమెరికాలో లోకేష్ పెట్టుబడుల వేట, ఐదు లక్షల కోట్లు తరలి రానున్నట్లు వినికిడి.

అంగారక గ్రహం నుండి .....అని పీఏ చెప్పబోతూంటే "ఆపమన్నట్టు" చెయ్యి ఎత్తాడు మోదీ.

మిగతా వారంతా డిస్కవరీ ఛానెల్లో కప్పల్లాగా నోరు తెరచి అలానే ఉన్నారు.

ఇప్పటివరకు ఎన్ని లక్షల కోట్లు అయ్యాయి? అడిగాడు మోదీ.

కాస్త ఆలోచించి "యాభై లక్షల కోట్లు సార్ " చెప్పాడు జైట్లీ.

మన బడ్జెట్ ఎంత?

ఇరవై ఐదు లక్షల కోట్లు

అంటే ఆంధ్రా పెట్టుబడుల్లో సగం మన బడ్జెట్ అన్నమాట. ఇక మనం ఏం ఇవ్వగలం వాళ్లకి? ఆ పెట్టుబడుల్లో వాళ్ళు అంతర్జాతీయ రాజధాని కట్టుకోవచ్చు, పోలవరం పూర్తి చేయొచ్చు, ఇక ప్రత్యేక హోదా అంటారా.... అది ఏ వనరులు లేని బీద రాష్ట్రానికి. లక్షల కోట్ల పెట్టుబడులు, కోటి ఉద్యోగాలు, అరవై ఐటి కంపెనీలు,అద్భుతమైన రాజధాని..... ఇన్ని ఉన్న రాష్ట్రానికి మనమేం చేయగలం? ఏం ఇవ్వగలం? చెప్పండి అన్నాడు మోదీ.

ఏం చేయలేము సార్" ముక్తకంఠంతో అన్నారు అందరూ.

సో, ఇదే ఫైనల్ చేయండి" అని పైకి లేచాడు మోదీ.

"అన్నట్టు షా జి, నాయుడు గారికి ఫోన్ చేసి పది లక్షల కోట్లు పంపమని చెప్పండి, అసలే ఎలక్షన్స్ దగ్గర పడుతున్నాయి " అని వెళ్లిపోయారు.

అందరూ ఏం మాట్లాడకుండా సైలెంట్ గా చూస్తూ ఉండిపోయారు ఇప్పుడు మన ఆంధ్రా నాయకుల్లాగా.

సుప్రీం జడ్జీల అరెస్ట్.. ప్రజలు షాక్!
శరవేగంగా మారుతున్న పరిస్థితులు..

మాలే:

హిందూ మహా సముద్రంలోని ద్వీప దేశమైన మాల్దీవుల్లో రాజకీయ సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. పరిస్థితులు శరవేగంగా మారిపోతు న్నాయి. మాల్దీవులు అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించిన కొన్ని గంటల్లోనే చీఫ్ జస్టిస్ అబ్దుల్లా సయీద్‌తో పాటు మరో సీనియర్ జడ్జి జస్టిస్ అలీ హమీద్, ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓ కీలక నేతను మంగళవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏకంగా సుప్రీం జడ్జీలనే అరెస్ట్ చేయడంతో ప్రజలు షాక్‌కు గురయ్యారు. సామాన్యుల పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు.

రాజకీయ అనిశ్చితి కారణంగా 15 రోజులపాటు ఎమర్జెన్సీ అమల్లో ఉంటుందని అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ సోమవారం (ఫిబ్రవరి 5న) ప్రకటించారు. ఎమర్జెన్సీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులలో ఇద్దరిని అరెస్ట్ చేయడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఏ కారణాలు, సెక్షన్ల కింద అరెస్ట్ చేశారో తెలపలేదు.. కానీ అరెస్ట్ విషయాన్ని ట్వీటర్ ద్వారా పోలీసులు వెల్లడించారు.

రాజకీయ సంక్షోభానికి కారణాలివే...

9 మంది ప్రతిపక్ష నేతలను జైలు నుంచి విడుదల చేయాలని మాల్దీవుల సుప్రీంకోర్టు గత గురువారం ఆదేశించింది. ఇందుకు అధ్యక్షుడు యమీన్ నిరాకరించడంతో రాజకీయ సంక్షోభం నెలకొంది. తీర్పును వెనక్కి తీసుకోవాలంటూ యమీన్ ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారు. జడ్జీలు తమ తీర్పుపై వెనక్కి తగ్గక పోవడంతో యమీన్ ఎమర్జెన్సీ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో భద్రతా దళాలకు విశేషాధికారాలు సంక్రమిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ అబ్దుల్లా సయీద్‌తో పాటు మరో సీనియర్ జడ్జి జస్టిస్ అలీ హమీద్‌లను అరెస్ట్ చేసి మిగతా ఇద్దరు జడ్జీలు తమ తీర్పును మార్చుకోవాలని పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్లయింది.



వేధింపుల వైద్యుడికి 125 ఏళ్ల జైలు

షికాగో:

బాలికలు మొదలు కొని యువతుల వరకూ 260 మందికిపైగా అమెరికాలోని క్రీడా కారిణులను దశాబ్దాలకు తరబడి లైంగికంగా వేధించిన మాజీ వైద్యుడు లారీ నస్సేర్‌కు గరిష్ఠంగా 125 ఏళ్ల జైలు శిక్ష పడింది. మిషిగన్‌లోని చార్లెట్ న్యాయస్థానం సోమవారం ఈ శిక్ష విధించింది. మిషిగన్ స్టేట్ వర్సిటీ క్లినిక్‌లో లారీ వైద్యుడిగా పనిచేశారు. ఆ సమయం లోనే చికిత్స పేరుతో క్రీడాకారిణులను లైంగికంగా వేధించారు. బాలికల అశ్లీల వీడియోలను కలిగివున్నందుకు ఈయనకు ఇప్పటికే గత డిసెంబ రులో 60 ఏళ్ల జైలు శిక్ష పడింది. భిన్న లైంగిక వేధింపుల ఆరోపణలపై గరిష్ఠంగా 175 ఏళ్ల శిక్షనూ జనవరిలో విధించారు. తాజా 125 ఏళ్ల శిక్షను జిమ్నాస్టిక్స్ కేంద్రంలో శిక్షణ సమయంలో పాల్పడ్డ వేధింపులకుగాను విధించారు. తీర్పు వెలువడిన అనంతరం లారీ క్షమాపణలు చెప్పారు.



జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో అగ్నిప్రమాదం



హైదరాబాద్ :

ఖైరతాబాద్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో అగ్నిప్రమాదం ఘటనపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేవలం కంప్యూటర్ సెక్షన్‌లోనే మంటలు చెలరేగడం పలు అనుమానాలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే... జీహెచ్‌ఎంసీ కార్యాయంలోని మొదటి అంతస్తులో మంగళవారం ఉదయం మంటలు చెలరేగగా, ఈ ప్రమాదంలో అకౌంట్ సెక్షన్ మొత్తం పూర్తిగా దగ్ధం అయ్యింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

మేయర్ బొంతు రామ్మోహన్ ఆరా

మరోవైపు అగ్నిప్రమాద ఘటనపై మేయర్ బొంతు రామ్మోహన్ ఆరా తీశారు. ఘటనా స్థలానికిచేరుకున్న ఆయన ప్రమాదానికి గురైన భవనాన్ని పరిశీలించారు. ప్రమాదంపై పోలీస్ కేసు నమోదు చేయాలని జోనల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఒకే కాంప్లెక్స్‌లో పలు సర్కిల్ కార్యాలయాలతో ఇరుకుగా ఉన్న జోనల్ కార్యాలయం నుంచి సర్కిల్ కార్యాలయాలను ఆయా ప్రాంతాల్లో పూర్తయిన భవనాలకు తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ అగ్నిప్రమాదం వెనుక ఏమైనా కుట్రదాగివుందా? లేదా ప్రమాదవశాత్తు జరిగిందా? అన్నది పోలీసుల విచారణలో తేలాల్సి వుంది.

హాట్.. హాట్‌గా రియా



టాలీవుడ్ లో హీరోయిన్స్ మొదటి సినిమాతో ఎంట్రీ ఇస్తే మినిమమ్ ఓ రెండు మూడు అవకాశాలను అందుకుంటున్న సమయంలో నటిగా పరిచయం అయిన బాలీవుడ్ యాంకర్ రియా చక్రవర్తి. ఎంఎస్.రాజు దర్శకత్వంలో ఆయన తనయుడు హీరోగా తెరకెక్కిన తూనీగా తూనీగా సినిమాతో టీ టౌన్ కి ఎంట్రీ ఇచ్చిన రియా మొదటి అడుగులోనే బారి డిజాస్టర్ ని అందుకుంది. ఆ సినిమా ఆమెకే కాకుండా ఎవ్వరికీ ఏ విధంగా ఉపయోగ పడలేదు. ఇక ఇక్కడ అవకాశాలు రావడం లేదని రియా నార్త్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. అక్కడ అవకాశాలు బాగానే వస్తున్నాయి కానీ అనుకున్నంత రేంజ్ లో రావడం లేదు. గ్లామర్ షోను కూడా రియా ప్రతి సినిమా సినిమాకు పెంచుకుంటూ వెళ్లింది. అంతే కాకుండా ఘాటైన లిప్ లాక్ లకు.కూడా సిద్ధమైంది. మూడవ సినిమా సోనాలి కేబుల్ లో అమ్మడి ఘాటైన ముద్దు చాలా క్లిక్ అయ్యింది. అందువల్లే కొన్ని అవకాశాలు వచ్చాయి. గత ఏడాది వరకు బాగానే వచ్చిన ఈ బ్యూటీ కొంచెం డౌన్ అవ్వడంతో తన అసలైన అందాల ఆయుధాలను స్పెషల్ గా ప్రయోగించడానికి రెడీ అయ్యింది. రీసెంట్ గా ఓ ఫొటో షూట్ ఇచ్చిన రియా ఎప్పుడు కనిపించనంత హాట్ గా కనిపించి షాక్ ఇచ్చింది.

డ్రెస్సు ఓ రేంజ్ లో హాట్ గా ఉంటే రియా అంతకు మించి అన్నట్టు క్లివేజ్ అందాలను తన లెగ్స్ ను చూపించి అసలైన హాట్ అందం ఏంటో చెప్పేసింది. తెలుగు ఆడియెన్స్ చూసి తూనీగా పిల్ల ఈ స్థాయిల్ అందాలను అరబోస్తోందేంటని కామెంట్స్ చేస్తున్నారు. సౌత్ లో కొంత మంది హీరోయిన్స్ ఇదే తరహాలో అందాలతో ఆకర్షించి మంచి ఛాన్సులను కొట్టేశారు. మరి రియా అదృష్టం ఎలా ఉందో..



గతేడాది సమ్మర్ లో రారండోయ్ వేడుక చూద్దాం మూవీతో సక్సెస్ సాధించిన తర్వాత టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కి ఇప్పటివరకూ ఒక్కటంటే ఒక్కటి కూడా మంచి వార్త వినిపిం చలేదు. స్పైడర్ డిజాస్టర్.. ఖాకీ హిట్ అయినా ఈ భామ పేరు లేకపోవడం అనుకున్న ప్రాజెక్టులు కార్యరూపం దాల్చకపోవడం లాంటివి జరిగాయి. ఇదే సమయంలో ఓ బాలీవుడ్ మూవీని పూర్తి చేసింది రకుల్ ప్రీత్. అయ్యారే అంటూ సిద్ధార్థ మల్హోత్రా.. మనోజ్ బాజ్ పాయ్ లీడ్ రోల్స్ లో నటించిన చిత్రాన్ని కంప్లీట్ చేసింది. గత కొన్ని వారాలుగా ఈ మూవీ ప్రచారం కోసం దేశం మొత్తం చక్కర్లు కొట్టేస్తోంది. అనుకున్న ప్రకారం అయితే.. ఫిబ్రవరి 9నే అయ్యారే రిలీజ్ కావాల్సి ఉంది. కానీ ఇప్పుడీ సినిమా విడుదలపై సందేహాలు తలెత్తుతున్నాయి. ఇందుకు కారణం.. ఈ సినిమాకు ఇంకా సెన్సార్ సర్టిఫికెట్ అందకపోవడమే. సెన్సార్ సభ్యులు తిరస్కరించగా. ఇప్పటికే రివైజింగ్ కమిటీ దగ్గరకు వెళ్లిన అయ్యారేకు.. ఇంకా అక్కడి నుంచి క్లియరెన్స్ రాలేదు. ఈ సినిమాను ఆర్మీ చేపట్టే కోవర్ట్ మిషన్స్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కించడంతో రక్షణ శాఖ కూడా జోక్యం చేసుకుందట. భద్రతకు సంబంధించిన సెన్సిటివ్ ఇన్ఫర్మేషన్‌ను సినిమాలో చూపించారని భావిస్తున్నారట. కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయాలంటూ దర్శకుడు నీరజ్ పాండేకు సూచించినట్లు చెప్పుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు మార్పులు చేసేయడం అంటే సాధ్యమ య్యే పని కాదు. అందుకే రిలీజ్ డేట్ ను ఫిబ్రవరి 9 నుంచి వాయిదా వేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

మెరుపుల్లో భూమి ఫెడ్నేకర్



బాలీవుడ్ బ్యూటీ భూమి పెడ్నేకర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయిపోయింది. ఇందుకు కారణం.. రీసెంట్ గా ఫోర్బ్స్ 30 అండర్30 లిస్ట్ లో ఈమె పేరు కూడా ఉండడమే. ఫోర్బ్స్ లిస్ట్ లో పేరు సంపాదించడం అంటే.. అది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కే విషయమే. అందుకే ఈ సంగతిని పలు మార్లు చెప్పుకుని ఆమె మురిసిపోతుంటే.. ఆమెను ఆకాశానికి ఎత్తేస్తున్నారు అభిమానులు. ఈ లిస్ట్ లో విక్కీ కౌశల్.. మిథిలా పాకర్.. జుబిన్ నాటియల్ కూడా ఉన్నా.. జనాలు ఎక్కువగా మాట్లాడుకుంటున్నది మాత్రం భూమి గురించే. ఇందుకు కారణం.. రెండున్నరేళ్ల క్రితం ఈమె కనిపించిన తీరు.. ఇప్పుడున్న స్థాయి ఏ మాత్రం పోల్చడానికి సాధ్యం కాని విషయం. దమ్ లగా కే హైసా చిత్రంలో భూమి పెడ్నేకర్ ఎంత లావుగా కనిపించిందో చూశాం. ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటించిన ఈ చిత్రంలో.. అసలు కామెడీ అంతా ఈమె చుట్టూనే సాగుతుంది. బోలెడంత ట్యాలెంట్ ఉన్నా.. ఆ తర్వాత కాసింత బ్రేక్ తీసుకుని.. ఈమె రీఎంట్రీ ఇచ్చిన తీరు సూపర్ అనాల్సిందే. టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ.. శుభ్ మంగళ్ సావధాన్ చిత్రాలలో ఆకట్టుకున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు హాట్ అండ్ సెక్సీగా తయారైపోయింది. ఫోటో సెషన్స్ లో సొగసులు చూపిస్తున్న తీరులో.. ఈ తరం యంగ్ భామలకు ఏ మాత్రం తీసిపోవడం లేదు. ఫ్యాట్ నుంచి హాట్ కు భూమి పెడ్నేకర్ మారిన తీరు మాత్రం అందరినీ మైమరపించేస్తోంది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక లీడర్ విశాఖ రూరల్

విశాఖపట్నం | బుధవారం 7-2-2018

ఆర్‌ఎంపీ, పీఎంపీల మండలశాఖ అధ్యక్షునిగా వెంకటరమణ

నాతవరం, న్యూస్‌లీడర్:
ఆర్‌ఎంపి, పిఎంపిల సంఘం మండలశాఖ అధ్యక్షుడిగా ములగపూడి గ్రామానికి చెందిన బాలం వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆర్‌ఎంపి, పిఎంపిసంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా వెంకటరమణ, కార్యదర్శిగా నాతవరంకు చెందిన కిల్లంపల్లి శివతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ విలేకరులతో మాట్లాడుతూ ఆర్‌ఎంపి, పిఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

చల్లని తల్లి మోదకొండమ్మ



మాడుగుల, న్యూస్‌లీడర్:
పిలిచిన పలికే అమ్మవారిగా మాడుగుల మోదకొండమ్మ ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందింది. అందమైన రూపం అద్భుతమైన తేజస్సుతో కూడిన అమ్మవారి విగ్రహం అందర్ని ఆకట్టుకొనేలా చేస్తుంది. 1982 సంవత్సరంలో తహశీల్దార్‌గా మాడుగుల వచ్చిన ఎం. హంపన్న ఆలయం పరిస్థితి గమనించి ఆలయాన్ని పునరుద్ధరణ చేశారు. 20 మంది కమిటీ సభ్యులను ఏర్పాటు చేశారు. పుప్పాల అప్పలరాజును ఛైర్మన్, కొప్పాక కామేశ్వరరావుని కార్యదర్శి, శ్రీనాధు రామకృష్ణ సూర్యనారాయణను కోశాధికారి, జలుమూరి చిట్టిబాబుని వైస్ ప్రెసిడెంట్‌లుగా ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా సత్యవరపు పైడిశెట్టి, జల్లు విశ్వేశ్వరరావు, బొడ్డేటి ఆదినారాయణ, వద్దాది జయంతవర్మ, భీమరశెట్టి సోమునాయుడు, అదిన వెంకటరమణ, పాటబళ్ల సోమేశ్వరరావు, దాసరి బుట్టయ్య, నూతిగట్టు వెంకటరమణ, డి. ఆదినారాయణ, పుట్టా పెదఅప్పారావు, జనపరెడ్డి సన్యాసయ్య, కె.ఎ.ఎస్ ప్రకాష్‌నారాయణ, మద్దిల సాంబశివరావు, కొట్యాడ రామం ఏర్పాటుచేశారు. కాలక్రమేగా 16 మంది మరణించగా ప్రస్తుతం వారి స్థానంలో దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనువాసరావు, భీమరశెట్టి పైడియ్య నాయుడు అమ్మవారికి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం అమ్మవారి ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి. భక్తులకు విశ్రాంతి గదులు, వంట షెడ్లు, వంట పాత్రలు, స్నానపుగదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. కడియం లంక నుండి 200 రకాల పూల మొక్కలు ప్రత్యేకంగా తెప్పించి ఆలయాన్ని పూలమొక్కలతో అలంకరణ చేశారు. విశాఖ డైరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు 40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కల్యాణ మండపం పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. ఎంపి అవంతి శ్రీనివాసరావు నిధులు 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న వంట షెడ్ పనులు చురుకుగా సాగుతున్నాయి.
నూతన కమిటీ సభ్యులుగా 16 మందిని కమిటీ ఏర్పాటు చేశారు. పుట్టా నానాజీ, చల్లా రామస్వామి, దాసరి వీర్రాజు, లోపెంట రామకృష్ణ, చదలవాడ జయలక్ష్మి, చింతాడ శివబాబు, యడ్ల హేమకుమార్, గెంజి అప్పారావులతో పాటు మరికొంత మంది సభ్యులు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తున్నారు. రానున్న కాలంలో అమ్మవారి ఆలయం ఉత్తరాంధ్రలో మరింత ప్రసిద్ధి చెందే విధంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

యువతకు ఉపాధి కల్పిస్తున్న మాడుగుల హల్వా



మాడుగుల, న్యూస్‌లీడర్:
1890 సంవత్సరంలో మాడుగులకు చెందిన దంగేటి ధర్మారావు మొట్టమొదటి సారిగా ఈ హల్వాను తయారు చేశారు. అప్పటినుంచి మాడుగుల హల్వా అంతర్జాతీయంగా ప్రసిద్ధిచెందింది. ప్రస్తుతం మాడుగుల బస్టాండ్ ఆవరణలో దంగేటి మూర్తి, దాసరి ప్రసాద్, దంగేటి గోపి, దంగేటి వాసు, దాసరి కొండబాబు, దాసరి అప్పారావు, పార్ధసారథి హల్వా, దంగేటి ధర్మేంద్ర, వద్దాది సత్యారావు, మంగరాజు బ్రదర్స్ హల్వా, శ్రీదేవి హల్వా, దంగేటి కృష్ణ పేరుతో హల్వా దుకాణాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం ఈ హల్వా షాపులలో పనిచేసే కుర్రాళ్లు ఇంటి దగ్గర హల్వా తయారుచేసే పనివాళ్లు మొత్తం 100 మంది దాకా ఈ హల్వా వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తున్నారు. మాడుగుల కాకుండా ఘాట్‌రోడ్ జంక్షన్‌లో హల్వా షాపులు 6 ఏర్పాటు చేశారు. ఈ హల్వాను రూ. 400, 300, 200, 3 రకాలుగా తయారుచేసి అమ్మకాలు చేస్తున్నారు. ఈ హల్వా వ్యాపారం పూర్తిగా ఆదివారం, మంగళవారం మొదకొండమ్మ ఆలయానికి వచ్చే భక్తుల మీద ఆధారపడి ఉంది. మాడుగుల హల్వాను దంగేటి మోహన్, మంగరాజు బ్రదర్స్ హల్వా ఎక్స్‌ప్రెస్ పేరుమీద మొబైల్ వ్యాన్‌ల ద్వారా ఉత్తరాంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో హల్వాను అమ్మకం చేస్తున్నారు. ఈ హల్వాను మాజీ ప్రధాని మంత్రి ఇందిరాగాంధీ, బీజేపీ నాయకులు మురళీ మనోహర్ జోషి, ఎల్‌కే అద్వాని, ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ, మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీరామారావు, వైఎస్ రాజశేఖరరెడ్డి, నిర్మాత అల్లు అరవింద్, హీరో కృష్ణ, విజయనిర్మల, అల్లు అర్జున్, రాజేంద్ర ప్రసాద్, సుమన్, సాయికుమార్ వీరంతా హల్వా రుచి చూసి వాహ్వా మాడుగుల హల్వా అని మెచ్చుకున్నారు.

నాడు వార్డుమెంబరు.. నేడు ఎమ్మెల్యే

కష్టాన్ని మెట్లుగా మలచుకుని ఎదిగిన వ్యక్తి బూడి



మాడుగుల, న్యూస్‌లీడర్:
ఇంతింతై వటుడింతై అన్న మాట మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడుకు అచ్చంగా సరిపోతుంది. తన కష్టాన్ని నమ్ముకుని అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వ్యక్తి అతను. అతను రాజకీయాల్లో అంత సులువుగా ఎదగలేదు. దిగువస్థాయి కార్యకర్తగా జీవితాన్ని ఆరంభించిన ఆయన ఈ రోజున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన చేపట్టిన తొలి ప్రజాస్వామిక పదవి వార్డు మెంబర్. ఆ తర్వాత తారువ ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆ పిమ్మట తారువ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా కూడా పని చేశారు. అంతే కాకుండా దేవరాపల్లి మండల ఎంపీపీగా, జెడ్పీటీసీగా కూడా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ముత్యాలనాయుడుది ఒక రకంగా రాజకీయ కుటుంబమే. ఆయన తండ్రి వెంకునాయుడు నాలుగుసార్లు గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. తండ్రి అడుగులో అడుగులేస్తూ రాజకీయ బడిలో ప్రవేశించి ముత్యాలనాయుడు అనతి కాలంలోనే రాజకీయాల్ని అవుపాశన పట్టేశారు. నమ్మకానికి మారుపేరుగా ఉంటూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. ధనార్జనకు ప్రాధాన్యత ఇవ్వకుండా సిద్ధాంతానికి కట్టుబడి ఉంటారనేది ఆయన గురించి తెలిసిన వారు చెప్పేమాట. పార్టీ మారితే కోట్ల రూపాయలు ఇస్తామన్నా పీసమెత్తు చలించకుండా వైసీపీలో ఆయన ఉండిపోయారు. ఎమ్మెల్యేగా నాలుగు మండలాల పరిధిలో ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా వెంటనే స్పందించే నాయకుడిగా పేరు గడించుకున్నారు. మరోమారు ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలవడమే లక్ష్యంగా శ్రమిస్తున్నారు. ఏదేమైనా మంచి నాయకుడిగా ఆయన ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

ఘనంగా గోవాడ పరదేశమ్మ జాతర

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ఏర్పాటు



దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం, న్యూస్‌లీడర్:
మండలంలోని గోవాడ గ్రామంలో పరదేశమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. జాతర సందర్భంగా గ్రామంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనలతో ప్రకారం ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పోటీలు, గుర్రాల పందాల పోటీలు, రన్నింగ్ పోటీలు, షెటిల్ పోటీలను నిర్వహించారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పీఏసీఎస్ అధ్యక్షుడు బేరా సత్యారావు, మాజీ సర్పంచులు ఏడువాక సింహాచలం, ఏడువాక సత్యారావులతో, సర్పంచులు, ఎంపీటీసీలు ఏడువాక లక్ష్మణకుమార్, అల్లం రామ అప్పారావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను బుధవారం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమంలో అందజేస్తామని సర్పంచ్ లక్ష్మణకుమార్ తెలిపారు.

గౌరీపరమేశ్వరుల ఉత్సవ గోడ పత్రిక విడుదల



కశింకోట, న్యూస్‌లీడర్:
కశింకోట గవరపేటలో వెలసిన శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 10న ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ గోడపత్రికను మంగళవారం విడుదల చేశారు. ఈ గోడపత్రికను ఆర్‌ఈసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి మలసాల రమణారావు, వేగి గోపీకృష్ణ, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, సర్పంచి తిరుపోళ్ల నాగేశ్వరి, ఆలయ వ్యవస్థాపకులు వేగి సన్యాసిరావు చేతులమీదుగా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాల నుంచి కశింకోట గవరపేటలో గౌరీపరమేశ్వరుల మహోత్సవం జరుగుతుందని, మహోత్సవానికి నియోజకవర్గం లోని ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్, వేగి వెంకటరావు, పెంటకోట రాము, వేగి రామకోటి, మళ్ల లోవకృష్ణ, ఎంపీటీసీ దాడి నాగరాజు, కాండ్రేగుల నాగేశ్, పెంటకోట సత్యారావు, వేగి రామరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం



బాధితురాలు మామిడి సత్యవతి

నాతవరం, న్యూస్‌లీడర్: ప్రమాదవశాత్తు నిప్పు అంటుకో వడతో సోమవారం రాత్రి పూరిల్లు దగ్ధమైంది. నాతవరంకు చెందిన మామిడి సత్యవతి అనే వృద్ధురాలు చలికి కుంపటి సిద్ధం చేసుకుంటుండగా నిప్పు రవ్వలు ఇంటిపై పడటంతో ఇల్లు కాలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న పింఛన్ డబ్బు, రేషన్ కార్డు, ఆధార్‌కార్డులు, వంట సామగ్రి తదితర వస్తువులు కాలిపోయాయని ఆమె బోరున విలపింఇచంది. ఈ మేరకు గ్రామస్థులు మంటలను అదుపు చేశారు. తనను ఆదుకోవాలని ఆమె కోరింది.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

రోలుగుంట, న్యూస్‌లీడర్:
రోలుగుంట జూనియర్ కళాశాలలో 17వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.సుజాత మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీ ఒక్కరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తే ఖచ్చితంగా విద్య వస్తుందన్నారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలన్నారు. భవిష్యత్‌లో ఉపయోగపడే పనులను చేసి అందరి మన్ననలు పొందాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

షెడ్యూల్ తెగల జాబితాలో ఇతర కులాలను చేర్చితే ప్రతిఘటిస్తాం

మాజీ మంత్రి బాలరాజు



నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
ఇటీవల కాలంలో షెడ్యూల్ తెగల జాబితాలో కొన్ని కులాలను చేర్చే ప్రక్రియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ అవసరాలకు వాడుకునే దశగా ప్రయత్నం చేయడం సరైంది కాదని డిసిసి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన నర్సీపట్నంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇది షెడ్యూల్ తెగలు, ఆదివాసీ జాతికి అన్యాయం చేసే దుర్మార్గమైన చర్య అన్నారు. ఆది వాసీ గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్ల ద్వారా రాయితీ కల్పించాలని, సామాజిక, ఆర్థికంగా, వైద్యపరంగా అన్ని రంగాల్లో వారికి అందరికతో సమానమైన అవకాశాలు కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చారన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులను ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నారన్నారు. గిరిజన జాతికి అన్యాయం చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలి, లేకుండా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

తాండవకు పర్యాటక శోభ



డ్యామ్ దిగువ భాగంలో నాటిన అలంకరణ మొక్కలు

నాతవరం, న్యూస్‌లీడర్:
తాండవ జలాశయం పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. ఇందుకు గాను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ గత ఏడాది రూ.15లక్షలు మంజూరు చేశారు. వీటితో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు అధికారులు గత అక్టోబర్‌లో చేపట్టారు. తాండవ డ్యాం దిగువ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కడియం, ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన అలంకరణ మొక్కలను ఇరువైపులా ఏర్పాటు చేశారు. తాండవ డ్యాం దిగువ ప్రాంతంలోని నల్లగొండమ్మతల్లి, ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణాలను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. డ్యాం దిగువున పర్యాటకులు సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేశారు. తాండవ జలాశయం గట్టుపై నుంచి చూస్తుంటే ఈ ప్రాంగణమంతా అందంగా కనిపిస్తోంది. గతంలో ఈ ప్రాంతమంతా పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉండేది. ఈ ప్రదేశాన్ని పార్కుగా తీర్చిదిద్దడంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది. ప్రస్తుతం అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ పనులు పూర్తయితే పర్యాటకులు తాకిడి పెరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా

తహసీల్దార్ అప్పలనాయుడు



మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పలనాయుడు

రోలుగుంట, న్యూస్‌లీడర్:
పారదర్శకంగా ఓటు జాబితా సిద్ధం చేయాలని రోలుగుంట తహసీల్దార్ అప్పలనాయుడు అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో అంగన్వాడీ, రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో మృతి చెందిన వ్యక్తుల పేర్లు వలస వెళ్లిన వారి పేర్లు క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంటింటికి వెళ్లి మార్పులు, చేర్పులు చేయాలన్నారు. జనవరి 1 నాటికి 18 సంవత్సరాల నిండిన వారికి ఓటర్లను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి వైనులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై గ్రామస్థాయి సమావేశాలు



మాట్లాడుతున్న రామకృష్ణ

కశింకోట, న్యూస్‌లీడర్:
మండలంలోని బయ్యవరం గ్రామంలతో ఛైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్‌వారు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగము ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో సీఎల్‌డబ్ల్యూ పి.వరలక్ష్మి మాట్లాడుతూ 2011 నుంచి ఇంతవరకు లింక్ వర్కర్లు స్కీము ద్వారా జరిగిన కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యక్రమాలు గురించి వివరించారు. జోనల్ సూపర్‌వైజర్ పి.యుగంధర్ మాట్లాడుతూ హెచ్‌ఐవీ/ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ తీవ్రత గురించి క్షుణ్ణంగా వివరించారు. డిస్ట్రిక్ట్ రిసోర్సుపర్సన్ కె.రామకృష్ణ మాట్లాడుతూ హైవేపై హెచ్‌ఐ/ఎయిడ్స్ ఒక హోర్డింగ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా మరింత అవగాహన పెరుగుతుందని, దీనికి సర్పంచి గొల్లవిల్లి జయ, ఎంపీటీసీ షహీదా రెహమాన్ ఏర్పాటు చేయడానికి అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమంలతో వార్డు మెంబరు గొల్లవిల్లి సన్యాసిరావు, బాబర్, కార్యదర్శి జి.సుబ్బలక్ష్మి, హెడ్‌మాస్టార్ బీవీ రామలక్ష్మి, అంగన్వాడీ వర్కర్లు, ఆశాలు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు చేస్తున్న సేవలు ప్రశంసనీయం



ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం

రావికమతం, న్యూస్‌లీడర్:
స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని సహిత విద్య జిల్లా సమన్వయకర్త ఎన్.శ్రీదేవి అన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ఎస్కార్ట్, ట్రాన్స్‌పోర్టు అలవెన్స్‌ల నిమిత్తం ప్రభుత్వం చేసిన లక్ష రూపాయలను ఆమె అందజేశారు. భవిత కేంద్రంలో సేవలు పొందుతున్న 22 మంది దివ్యాంగ విద్యార్థులకు ఏడు నెలలకు సంబంధించి ట్రాన్స్‌పోర్టు అలవెన్స్‌గా రూ.46,200లు 36 మందికిఆరు నెలలకు సంబందించి ఎక్కార్ట్ అలవెన్స్‌గా రూ.54వేలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కేంద్రానికి ఇప్పటి వరకు ఫిజియోథెరపి, సేవలు అందుతున్నాయన్నారు. ఇకపై సైకాలజిస్ట్, ఆడియోలజిస్ట్‌లను కూడా నియమిస్తున్నామన్నారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులు వేసిన ముగ్గులను ఆమె తిలకించారు. బర్డ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధి గెంజి మోదినాయుడు సమకూర్చిన బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ అప్పారావు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు మహాలక్ష్మినాయుడు, జగన్నాధనాయుడు ఉన్నారు.

దీర్ఘకాలిక సమస్యలపై ఆశా కార్యకర్తలు ధర్నా



ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు

రావికమతం, న్యూస్‌లీడర్:
తమ దీర్ఘకాలిక సమస్యలపై కొత్తకోట పిహెచ్‌సి ముందు ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు తీర్చాలని ఎన్ని పర్యాయయలు ప్రభుత్వాన్ని మొరపెట్టుకున్నా ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకపోవడంపై నాయకులు గొల్లవెల్లి లక్ష్మి, కె.ఆదిలక్ష్మి, సాలాపు లలితకుమారి, మంగ, ఎస్.లక్ష్మి తదితరులు ఆరోపించారు. ముందుగా డాక్టర్ నరేంద్రకుమార్‌కి వినతిపత్రం అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశ కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న మొండివైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఆశ వర్కర్ల యూనియన్ సిఐటీయు పిలుపు మేరకు ప్రతీ పిహెచ్‌సి ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఆశ కార్యకర్తలకు 2018-2019 బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ఆరువేలు చెల్లించాలని కార్మికులుగా గుర్తించి పనికి తగ్గ వేతనం కల్పించాలని కోరారు. అర్హులు కలిగిన వారికి ఏఎన్ఎంలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాదస్పదమైన అర్చకుని భూమి



గోతులను చూపుతున్న అర్చకుడు విజయభాస్కర్

రావికమతం, న్యూస్‌లీడర్:
కొత్తకోట కేశవ ఆలయ స్వామి అర్చకుడు విజయభాస్కర్ స్థలం వివాదస్పదమైంది. గ్రామంలోని శివాలయం ఎదురుగా ఒకటిన్నర సెంట్ల స్థలం కొన్నాళ్లుగాఖాళీగా ఉంది. ఆ స్థలంలో కేశవస్వామి ఆలయ అర్చకుడు విజయభాస్కర్ గత నెల 28న ఇంటి పనులు చేస్తుండగా ఆలయ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న శెట్టి రామునాయుడు, గ్రామ నాయకుడు వెల్లంకి మోదినాయుడు అడ్డుపడ్డారు. ఆ స్థలం దేవాలయంకు సంబంధించిందని, ప్రభుత్వ స్థలముంటూ పోలీసు ఫిర్యాదుతో పాటు తహసీల్దార్‌కు, పంచాయతీకార్యదర్శికి, ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే ఆ స్థలం తనదని గ్రామానికి గ్రంధి జోగారావు 1988 పిల్లా అచ్చెన్నదొర వద్ద కొనుగోలు చేశారని, ఆయన తదనంతరం అతని భార్య సుశీల, నలుగురు కుమారులు తనకు 2011 మార్చి 30న భూదానంగా దాన పట్టా రాసి ఇచ్చారని స్థలానికి సంబంధించిన పత్రాలు తన వద్ద ఉన్నాయని విజయ్‌భాస్కర్ వాపోయాడు. నిత్యం దైవపూజలు చేసే తాను దేవుని స్థలాన్ని ఆక్రమించుకోలేదని ఆలయ అవసరాల నిమిత్తం తానే మూడడుగుల స్థలాన్ని వదిలివేశానని చెప్పారు. ఛైర్మన్ ఫిర్యాదు మేరకు పోలీసులు, గ్రామ కార్యదర్శి, ఎండోమెంట్ అధికారులు వచ్చి పత్రాలను పరిశీలించారని, ఆ స్థలం తనదిగా గుర్తించి వెళ్లారని, ఇల్లు నిర్మించుకునేందుకు అభ్యంతరం లేదని చెప్పినప్పటికీ ఆలయ ఛైర్మన్ రామునాయుడు మళ్లీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారని భాస్కర్ తెలియజేశాడు. తహసీల్దార్ తనకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాడని ఆయన తెలిపారు.

అంతర్జాతీయ కరాటే పోటీలలో ఎస్‌ఎఫ్‌ఎస్ విదార్థి ప్రతిభ



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఇటీవల నగరంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో 10సంవత్సరాల వయసు విభాగంలో పాల్గొని బ్రాన్జుమెడల్ సాదిం చిన సీబీఎస్‌ఈ సిలబస్‌లో నవతరగతి చదువుతున్న విద్యార్థి గోగుల. హర్షిత్‌గుప్తాని స్కూల్ ఫాదర్లు ఇన్నారెడ్డి, విజయకుమార్‌లు అభినందించారు. మరిన్ని పథకాలు సాదించి పాఠశాల ప్రతిష్ఠను పెంచాలని సూచించారు. హర్షిత్ మొదటి రౌండ్ లో మహారాష్ట్ర విద్యార్థితో తలపడి అత్యదిక పాయింట్లు సాదించి, రెండవ రౌండులో భూటాన్ విద్యార్థితో తలపడి ఓటమి చెందాడు.

కరాటే పోటీలలో పవర్ కంభట్ విద్యార్థులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఇటీవల పోర్టు ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో పవర్ కంభట్ విద్యా ర్థులు పాల్గొని విజయం సాదించడంపై గ్రాండ్ మాస్టర్ ఎస్.శివ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మద్దిలపాలెం కృష్ణాకళాశాలలో పవర్‌కంభట్ పేరుతో కరాటే శిక్షణాలయం నిర్వహిస్తూ కరాటే ఔత్సాహికులను ప్రోత్సహి స్తున్నమని ఒక ప్రకటనలో తెలిపారు. ఈసవస్థకు చెందిన 16మంది విద్యార్థులు 29 ఈవెంట్లలో పాల్గొని 17 పతకాలు సాదించారన్నారు. అయిదు గో ల్డ్, ఆరు సిల్వర్ మెడల్స్ ,ఆరు బ్రాన్జు మెడల్స్‌ను సంపం గి యశ్వంత్, పూసపాటి మౌనిక, ప్రదీప్, తులసీసాయిరాం, మేఘ న, పల్లా.రాజశేఖర్, గోగుల హర్షిత్ గుప్తా, ఎం. హర్షిత, సిహెచ్ భార్గవి, ఎస్. యాసిర్, డివిఎల్.ప్రసాద్, అంజనీశ్రీ, సోమనాథ్‌రెడ్డి, వి.ప్రిషిత, వి.స్మ్రితి, కె.కౌషి క్ లు గెలుపొందారన్నారు. శిక్షకుడు టి.శ్రీనివాసరావు కృషి, శిక్షణ, ప్రోత్సాహం వలనే విద్యార్థులు విజయం సాదిం చార న్నారు. కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియాకి 'బి' గ్రేడ్ న్యాయ నిర్ణేతగా పవర్‌కంభట్ గ్రాండ్ మాస్టర్ ఎంపికయ్యారు.

జీసీసీ పెట్రోల్ బంక్ సిబ్బందిపై దాడి

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం జిసిసి పెట్రోల్ బంకు సిబ్బందిపై ఆరుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని జిసిజి బంక ఇన్‌చార్జి పి.సత్యనారాయణ మంగళవారం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సోమవారం రాత్రి సుమారు 12 గంటల సమయం దాటిన తర్వాత ఆరుగురు గుర్తు తెలియని వ్యక్తులు, పెట్రోల్ కొట్టించుకొనుటకు వచ్చి మా సిబ్బందిని కొట్టారన్నారు. సిబ్బంది 100కు ఫోన్ చేద్దామని ఫోన్ తీసుకోగా దాన్ని పగులకొట్టారని, ట్యాబ్ కూడా పగులకొట్టారన్నారు. నోటికి వచ్చిన దుర్భాషలాడుతూ కుర్చీలతో ఇష్టం వచ్చినట్లు కొట్టారని, ఆఫీసు అద్దాలు కూడా పగులకొట్టారన్నారు. సిబ్బంది వద్ద ఉన్న రూ.1009 నగదును పట్టుకుపోయారన్నారు. వీరిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.